19-10Pg1exHMNWJQE.qxd:19-10Pg1exHMNWJQE.qxd 01/01/01 9:59 AM Page 1

వాయిస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 12 వెల: 6.50

**కర్ణాటక సిఎం సిద్ధరామయ్య బావమరిది ఇల్లు సోదా**

**జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు**

9లో

## ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

**టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో సిఎం చంద్రబాబు**

**రాష్ట్ర అభివృద్ధే మన అజెండా**

**గత నాలుగు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి**

**వచ్చే ఫిర్యాదుల్లో 70శాతం భూ ఆక్రమణలపైనే**

**డి. సిఎం పవన్ కృషిని ప్రశంసించిన సిఎం**



శుక్రవారం మంగళగిరిలో టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో అపార విశ్వాసం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ నమ్మకం ఏ మాత్రం తగ్గకూడదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం చేసినట్లు సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలువుతాయన్నారు. గత నాలుగు నెలలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటిని మంచి ప్రభుత్వం పేరిట మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్‌పార్టీసర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించి తెలుగుదేశంతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోడీ నుంచి అందరూ నేర్చుకోవాలని పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాంగ్రెస్ పార్టీ చేయని తప్పులు లేవని అందుకే ప్రజల చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని >>2




## నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

**పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించనున్న ప్రభుత్వం**

**రూ.2.90లక్షల కోట్ల మేర పద్దు ఉండే అవకాశం**

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జర గనున్నట్లు కీలక సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వం పూర్తి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్ట నున్నారు. ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ రూప కల్పనలో తలమునకలై ఉండగా శాసనసభ ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేసే పనిలో నిమగ్న మయ్యారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్థికశాఖ అధికారులతో సంప్రదింపులు జరుపు తున్నారు. ఇప్పటికే రెండు మూడు తేదీలు ప్రతి పాదనకు వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా జగన్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను సమర్పించింది. మొత్తం రూ. 286389 కోట్లకు బడ్జెట్ సమర్పించారు. 2024 ఏప్రిల్ నుంచి జులై 31వరకు నాలుగు నెలల కాలానికి మొత్తం40గ్రాంట్లకింద రూ. 109052. 34 కోట్లకు శాసనసభ ఆమోదం తీసుకున్నారు. జూన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జులైలో పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాల్సి ఉంది. రాష్ట్ర ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడం, ఎన్ని అప్పులున్నాయో తెలియని గందరగోళ పరిస్థితుల్లో పూర్తి వివరాలు రాబట్టి ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం వెలువరించి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లాలనే ఉద్దేశంతో మరోసారి ఓటాన్ ఎకౌంట్‌కు ఆర్డినెన్సు రూపంలో ఆమోదం తీసుకున్నారు. ఆగస్టు నుంచి నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులు,ఇతర కార్యకలాపాల కోసం రూ. 129972.97 కోట్లతో 40 గ్రాంట్లకింద రెండో తాత్కాలిక బడ్జెట్‌కు గవర్నర్ నుంచి ఆమోదం తీసుకున్నారు. ఇలా మొత్తం 8నెలల కాలం ఓట్ ఆన్‌అకౌంట్ పద్దుతోనే గడిచిపోయింది. ఈ నేపథ్యంలో నవంబరు రెండోవారంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి శాసనసభ >>2



## 'సుప్రీం' విచారణలు ఇక ప్రత్యక్ష ప్రసారం!

**మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూ ట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

**విజయవాడ క్రైం,అక్టోబరు 18,ప్రభాతవార్త:** ఈ నెల 21న ఇందిరాగాంధీ స్టేడియంలో జరగబోయే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లత పాటు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబుతో కలిసి ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి,పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిఐపిలు, విఐపిలు స్టేడియంకు వస్తారు గావున స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. స్టేడియం >>2



## ఆప్ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు బెయిలు

**మనీ లాండరింగ్ కేసు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి జత్వానీ వ్యవహారంపై నమోదైన కేసుల దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించిందని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు గురువారం నివేదించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్‌ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆమెకు వెనక్కి ఇవ్వొద్దంటూ పోలీసులకిచ్చిన ఆదేశాలను పొడిగించారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ముంబయి సినీనటి జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వెనక్కి ఇవ్వకుండా పోలీసులను ఆదేశించాలని వాటి ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీకి >>2

## మెరుగైన వైద్యసేవల కోసం 30 అంశాల ప్రణాళిక

**పట్టుదల, కృషితో జిజిహెచ్‌ల నిర్వహణ**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజనాసుపత్రుల నిర్వహణ, సేవల్ని మెరుగపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్‌లలో చేపట్టబడిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు చర్యలు చేపట్టామని సూపరింటెండెంట్లు వివరించగా తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్థకత ఉంటుందని ఈ దిశగా ప్రసార మాద్యమాల్లో వార్తల్ని చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అదికారులు తమ ప్రయత్నాలిన, వాటి పలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు డిఎంఇ డాక్టర్ నరసింహం, 16 ప్రభుత్వ సర్వ జనాసుపత్రులు విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సూపరింటెండెంట్లు ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు ఇంకా శ్రమించి గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది. బాద్యతఅని మంత్రి స్పష్టం చేశారు. తమ భాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సతఫలితాల్ని సాధించవచ్చని ఆయన అన్నారు. జీజీహెచ్‌లో జరుగుతున్న కృషి వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని ఆయన అన్నారు. 30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై 17 ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపారు.



## 22న రష్యాకు ప్రధాని మోడీ

**బ్రిక్స్ సదస్సుకు హాజరు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22,23 తేదీల్లో రష్యాలో జరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వం వహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలోప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు జరుపుతారని తేలింది. భవిష్యత్తులో మరింతగా కలిసి పనిచేసే కీలక రంగాలపైనా ఈ సదస్సులో చర్చించనున్నారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్; రష్యా,ఇండియా, చైనా దేశాలు కూటమిగా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో సమావేశం అయ్యారు. 2006లో జరిగిన మొదటి సమావేశం తర్వాత బ్రిక్స్ సదస్సులు వరుసవెంబడి వివిధ దేశాల్లో జరిగాయి. అలాగే రష్యాలోనియెకాటెరిన్‌బర్గ్‌లోనే 2009లో మరోసారి బ్రిక్స్ కూటమి సదస్సు జరిగింది. 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దక్షిణాఫ్రికా ఆమోదం తెలపడంతో బ్రిక్స్ గ్రూప్‌ను బ్రిక్స్‌గా పేరు మార్చారు. ప్రపంచజనాభాలోని 41శాతం మంది ఈ బ్రిక్స్ దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో 24శాతంవాటాతో ఉంది. అలాగే ప్రపంచవాణిజ్యంలో 16శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. అంతకుముందు సెప్టెంబరులోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధాని మోడీని ఈనెల 22వతేదీ జరిగే ద్వైపాక్షిక భేటీకి >>2

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు

**మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**సచివాలయం. అక్టోబరు 18, ప్రభాతవార్త:** మైనార్టీల సమస్యలను పరిష్కరించి మైనార్టీలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేయాలని విజయవాడలో మైనార్టీ శాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి కోరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని షాదిఖానా ఏర్పాటు చేయటంతోపాటు మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన >>2

## 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

**'పల్లెవెలుగు' బస్సులో ప్రయాణించి టిక్కెట్ కొన్న పిసిసి చీఫ్ షర్మిల**

**మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయాలని కోరుతూ సిఎం చంద్రబాబుకు పోస్టుకార్డు**



బస్సులో టిక్కెట్టు కొని ప్రయాణిస్తున్న వైఎస్ షర్మిల

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది. అయినా ఉచిత బస్సు ప్రయాణం పై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అని అడుగుతున్నారు. తెలంగాణలో వారంలో అమలు చేశారు. పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి? ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని అని నా? రాష్ట్రంలో ప్రతి రోజూ 20లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారు. రోజుమహిళలు ద్వారా 7 కోట్ల ఆదాయం.నెలకు 300కోట్లు ఆదాయం. >>2

## తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!

**రోడ్డెక్కని 'ప్రిపెయిడ్ టాక్సీ'లు**

**దారితెలియని భక్తులను దోచేస్తున్న టాక్సీడ్రైవర్లు**

**టిటిడి ఇఒకు ఫిర్యాదు చేసినా కనిపించని ఫలితం**



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంత దూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలు మార్లుభక్తులు 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదు చేశారు. గత ఏడాదిగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీ యజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండి పోయారనేది అప్పట్లో వాదన వినిపించింది. తిరుమలకు దేశవిదేశాలనుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. >>2

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులకు నగర శివారుల్లోని రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో ఒక వెహికిల్‌లో 10లక్షలు విలువ చేసే 148 కేజీల గంజాయి పట్టుకున్నారు. కారులో పట్టుబడిన నిందితుల దగ్గర రివ్వాలరు,5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నయికి చెందిన దినేష్‌కుమార్ తన స్నేహితుడు ముత్తతో కలిపి విశాఖలోని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసారు.గతంలో మీడియేటర్ ద్వాకా గంజాయిని చెన్నయికి సరఫరా చేసిన దినేష్ డబ్బు అధికంగా వస్తుందన్న ఆశతో కొత్త కారు కొనుగోలు చేసారు.తరువాత దందా ఉధృతం చేసాడు. బీహార్‌లోని పట్నాకు వెళ్ళి రూ.75 వేలతో ఓ తుపాకిని కొనుగోలు చేసారు. ఎవరైనా ఎదురుతిరిగితే వారిని బెదిరిం >>2



శుక్రవారం విజయవాడలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

# అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

>>పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని వర్గాలు తీసుకోవాలని,భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పర్యవేక్షించి తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు,లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్, డిఐజిలు రాజకుమారి,అమ్మిరెడ్డిఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



శుక్రవారం మలైలోని విలాంగ్వేలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సీఎం

## 'రాజుకున్న 'ద్రవిడ' వివాదం

### గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుంటున్నది. గవర్నర్ ఆర్ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ్ చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపించారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటుని సర్దుబాటుచేస్తాం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనిన గవర్నర్ కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్చరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేసారు.

# 22న రష్యాకు ప్రధాని

>>రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంలోనే ప్రధానిమోదీని పుతిన్ తనకు అత్యంత ఆప్తమిత్రుడని సంభోధించారు. బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగానే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసారు.రష్యాలోని సెయింట్‌పీటర్స్ బర్గ్‌లో ఉన్న కాంటెస్టెంట్ పేలస్‌లో ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్‌తో పుతిన్ చర్చలు జరిపారు. ఆ సందర్భంగానే పుతిన్ దోవల్‌తో ఈ మాటలు చెప్పినట్లు వార్తలువెలువడ్డాయి.నా ప్రియమిత్రుడు మోదీని అడిగానని చెప్పండి. నా శుభాకాంక్షలు కూడా ఆయనకు తెలియజేయండి అని దోవల్‌తో అన్నట్లు వార్తలు వచ్చాయి. గత జులైలోనే మాస్కోలో పర్యటించిన మోదీ 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పుతిన్‌తో మోదీ ద్వైపాక్షిక భేటీ జరిపారు. అలాగే ప్రధానిమోదీకి రష్యా అత్యున్నత పురస్కారం సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్‌ను ప్రధానంచేసారు.అక్కడే డివిఎన్‌ఈహెచ్ ఎగ్జిబిషన్‌సెంటర్‌లో ఉన్న రోసాటమ్ పెవిలియన్‌ను కూడా ఇద్దరూ కలిసి సందర్శించారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

>>రాయితీలను అందించాలని కోరారు. మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు మరియు పిల్లల అభివృద్ధి కోసం శిక్షణ, ఉపాధి అవకాశాలను అందించే దిశగా ప్రణాళికతో కార్యాచరణ రూపొందించాలని కోరారు. మైనార్టీల్లో ఆర్థిక వెనుకబాటు తనం సమస్యను పరిష్కరించాలన్నారు. పారిశ్రామికంగా, వ్యాపారపరంగా మైనార్టీలు అభివృద్ధి చెందేలట్లు ప్రణాళికలు ఏర్పాటు చేయాలని మైనార్టీశాఖ మంత్రి ఫరూక్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు.

## ఖర్గేతో ఢిల్లీలో తెలంగాణ డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గేతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు పర్ల ఛేంజ్ని అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సీఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్థవంతంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా బిజెపిపై వ్యతిరేకత పెరిగిందని, సమస్యలతో ముందుకు సాగితే విజయాలు వరిస్తాయన్నారు.ఎస్సి,ఎస్టీ,బీసీ వర్గాలను భరోసా కల్పించేలా ఎన్నికల ప్రచారాలు ఉండాలని డిప్యూటీ సీఎంకు సూచించారు.

# సత్యేంద్ర జైన్‌కు బెయిలు

>>మే 30న సత్యేంద్ర జైన్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు షెల్‌కంపెనీలనుంచి సుమారు రూ.4.81 కోట్లవరకూ ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి అధికారులు ఈ హవాలాకేసును దర్యాప్తు చేసారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో వైద్యకారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. ఆయితే రెగ్యులర్ బెయిల్ ఇవ్వడంపు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తీహార్‌జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై అనేకులు కేజ్రీవాల్, మనీశ్‌సిసోడియా, సంజయ్‌సింగ్ వంటి ముఖ్యనేతలు కొన్ని నెలలపాటు జైలులో ఉండి వారికి ఇటీవలే బెయిల్ లభించింది. కేజ్రీవాల్‌కు గతనెలలోనే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా,దాదాపు ఆరునెలల తర్వాత ఆయన తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు. ఇడికేసులో 17నెలలపాటు జైలులో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దిరోజుల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేంద్ర జైన్‌కు బెయిలురావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ప్రత్యక్ష ప్రసారం!

>>న్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ సేన వర్సెస్ సేన కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందేవర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటిపరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందేవర్గాలమధ్య పోరులో కొన్ని నెలల్లుగా ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం విచారణజరిపింది. కేసుల విచారణను ప్రత్యక్షప్రసారంచేయడాన్ని అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నా ఆచరణలోకి రాలేదు. అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణరోజు ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశప్రజలంతా వీక్షించే ఏర్పాట్లుచేసారు. ఆదే తొలిసారిగా సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం కావడం. ఆ తర్వాత రాజ్యాంగధర్మాసనం విచారణలను ప్రత్యక్షప్రసారంచేయాలని రెండేళ్లక్రితం నిర్ణయించారు. ఈ దారితక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం 370వ అధికరణం వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటి వాటిని దేశప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

>>వంపాలని వైకాపా నేత విద్యాసాగర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులు

# ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

>>తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో టిడిపికి అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థి తుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయామన్నారు.న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ ఆరా చకం చూసినా దాని వెనుక గంజాయ్ బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అను కూల ప్రభుత్వం వచ్చింది కను నిలదొక్కుకుం టున్నాం. 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిబ్రవరిలో 70 శాతం భూ అక్రమాలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం.వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం. అందరినీఆదుకున్నాం. దేశం మన వైపు చూస్తుంది.విధ్వంసమైన అమరా వతిని,ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో గమనిస్తున్నామన్నారు.మళ్లీ,మళ్లీ చెబుతున్నా, పార్టీ ప్రజా ప్రతినిధులు మద్యం, ఇసుక పాలసీలకు దూరంగా ఉండాలి, అవినీతి,అవకతవకల పాల్పడితే సహించను న్నారు. వరదల సందర్భంలో మన ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చేపట్టిన సహాయక కార్యక్ర మాలతో ప్రజలు మన సమర్థతను గుర్తించారు. మన మీద నమ్మకం ఉంది కాబట్టే ఎన్నడు లేని రీతిలో వరద సహాయక చర్యల కోసం ప్రజలు రూ.500కోట్లకు పైగా విరాళాలు అందించారు. మనం బాధితులందరికీ సహకారం అందించామన్నారు. మంచి ప్యాకేజీ ఇచ్చామన్నారు.ఈ సమా వేశంలో అనేక కీలకాంశాలపై చర్చించారు. సమావేశంలో ముందుగా పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి చంద్ర బాబు,హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ తదితరులతో కలిసి నివాళి అర్పించారు.

# నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

>>ఆమోదం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు భారీగా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇచ్చింది. వాస్తవానికి వివరి నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ఖర్చులకు ఆమోదం తీసుకోవాల్సి ఉన్నా ఏడాది మొత్తానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సిందే. దాదాపు రూ.2.90 లక్షల కోట్ల మేరకు బడ్జెట్ ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులు కీలకం కానున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా వివిధ పథకాలకు బడ్జెట్‌లో నిధులు చూపబోతున్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులు సమకూరుస్తూ దాదాపు 28 పథకాల కింద పనులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆర్థికశాఖ కార్యదర్శి ఆయా ప్రభుత్వ శాఖలతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చిస్తున్నారు. తదుపరి దశలో మంత్రుల స్థాయి సమావేశాలు ఉంటాయని సమాచారం.సమావేశాల్లో పలు కీలకాంశాలతో పాటు స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చిస్తారు.

# విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

>>చేందుకు తుపాకీని కొనుగోలు చేసామని విజయవాడ డీసీపీ మహేశ్వరరావు తెలిపారు.

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!

>>రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్లలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సీఆర్‌ఓ, పద్మావతి విచా రణకార్యాలయం, ప్రైవేట్ క్యాంప్ కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందు రోడ్డుపై నుండి సిఆర్ఓ, పిఎసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవా లంటే 300 రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుచ్చుతున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటీసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్లు వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్లాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సొర్తగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలక్కిన వదులుతుండ, అరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వాహనానికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారుతున్నాయి. దీనిపై టిటిడి కౌలెంటుకు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆదరణకు మాత్రం నోచుకోలేదు.

# 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

>>ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ 300కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుందని భయమా? మహిళల ఓట్లు తీసు కున్నారు. హామీ ఇచ్చారు. ఇప్పుడు మహిళల కోసం 300కోట్లు ఖర్చు చేయలేరా? మీ సూపర్ సిక్స్‌హామీల్లో 4 పథకాలు మహిళలవే ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు ఇలాంటి తక్కువ ఖర్చు పథకం మీకు అమలు చేయడానికి ధైర్యం రావడం లేదు. మీకు ఇష్టం వచ్చినప్పుడు అమలు చేస్తారా? ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? 5 ఏళ్ల ఇలానే కాలయాపన చేస్తారా? ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రజలు అడుగుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు భద్రత ఉంటుంది. ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారు. ఇది చాలా మంచి పథకం. చంద్రబాబు ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి అదేవిధంగా మహిళల కోసం పెట్టిన పతకాలు వెంటనే అమలు చేయండి. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. ఇప్పటికే మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగాయి. మహిళలకు మీద భారం పడు తుంది. మహిళలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో మందగించారు పడాలి. రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాలు మీద రిపోర్ట్ తీశాం. అన్ని పెపర్ల నుంచి ఆర్టికల్స్ సేకరించాం. బాటి రేట్ల లెక్క మద్యం ధరలు తగ్గించారు. 99కే మద్యం ఇస్తే మహిళల మీద హత్యాచారాలు పెరుగుతాయి. ఇప్పటిలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.9.49
భరణి ఉ.10.46
వర్జ్యం : రా.9.38-11.05
దు.ఉ.6.09-7.44
శుభసమయం: ఉ.7.45-8.30,సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వారఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ముఖ్యవిషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**కర్కాటకం :** దాయాదులతో పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**సింహం:** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య:** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉంటాయి.

**మకరం:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకు పెడతాయి.

**కుంభం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND — Results of 18/10/2024 — M.R.P. ₹.2/-

| Series | 1st Prize Rs.100000/- | 2nd Prize Rs.7000/- | 3rd Prize Rs.3500/- | 4th Prize Rs.200/- | 5th Prize Rs.100/- | 6th Prize Rs.50/- |
|---|---|---|---|---|---|---|
| FUTURE SERIES Dr No:16 | 579730 | 38583 | 05513 16119 48632 66832 73784 77034 81131 85308 86011 99584 | [illegible] | [illegible] | [illegible] |
| SINGAM SERIES Dr No:16 | 960771 | 09685 | 21022 25002 26728 33154 39819 59540 70990 72357 79912 83222 | [illegible] | [illegible] | [illegible] |
| ABBLE SERIES Dr No:16 | 778745 | 40668 | 14641 26938 53582 54774 56827 56892 56973 59921 77014 97086 | [illegible] | [illegible] | [illegible] |
| NALLANERAM SERIES Dr No:16 | 318199 | 86919 | 00766 00809 15650 19717 21441 59876 61500 74424 86644 96963 | [illegible] | [illegible] | [illegible] |
| KUIL SERIES Dr No:16 | 493313 | 63251 | 14490 43844 48594 49084 50156 64609 73658 79616 91817 94123 | [illegible] | [illegible] | [illegible] |
| ROSA SERIES Dr No:16 | 987846 | 41474 | 05221 05641 28411 32903 66888 72050 86648 91914 97364 98103 | [illegible] | [illegible] | [illegible] |
| KUMARAN SERIES Dr No:16 | 429830 | 07536 | 25178 46763 55866 64461 71179 81228 88746 89402 97872 98587 | [illegible] | [illegible] | [illegible] |
| VISHNU SERIES Dr No:16 | 356473 | 40430 | 14263 23157 24059 25538 25930 29378 32700 44822 64670 89898 | [illegible] | [illegible] | [illegible] |
| DEAR SERIES Dr No:16 | 135305 | 54695 | 01705 10342 13596 32837 60870 62624 68635 74468 76642 82719 | [illegible] | [illegible] | [illegible] |
| THANGAM SERIES Dr No:16 | 266460 | 05680 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| SWARNALAXMI SERIES Dr No:16 | 574412 | 96783 | 17472 28333 28642 39479 41392 41816 52470 63620 74927 96326 | [illegible] | [illegible] | [illegible] |
| LION SERIES Dr No:16 | 984411 | 95528 | 16395 16761 27101 27696 38322 49237 51158 62590 73166 84649 | [illegible] | [illegible] | [illegible] |

19-10Pg3exHMNWJQECKPL.qxd:19-10Pg3exHMNWJQECKPL.qxd 01/01/01 9:50 AM Page 1



# సజ్జలవి పగటి కలలు: విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఇప్పుడు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వచ్చి అక్రమ కేసులు పెట్టాలని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైకాపా ఇక కనపడదని ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.



# కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు

**గురజాల, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** గురజాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరింది. లక్ష్మీటాకీస్ సెంటర్లోని గుంటూరు - మాచర్ల హైవే రోడ్డుపైకి నీరు రావడంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రోడ్లపైన నీరు లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత ఇసుక అని ధరలు పెంచుతున్నారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక అని చెప్పి ధరలు పెంచుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ఇసుక తీసే కాంట్రాక్టులను అధికారం పార్టీ మనుషులకే కట్టబెట్టారని ఆరోపించారు. తాడేపల్లిలోని నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. రెండు రోజులమాత్రమే టెండర్‌కు సమయం ఇచ్చారని అందరూ పండగ బిజీలో ఉంటే దోచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇసుక విధానం తీసుకొచ్చామన్నారు. దోపిడీకి అవకాశం లేని విధంగా చేశామని చెప్పారు. చంద్రబాబు ఇప్పుడు బూం,బూం బీర్, ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్స్ చాయిస్, పవర్‌స్టార్999, రష్యన్ రోమనోవాఏసీబీ, 999 లెజెండ్, హెవెన్స్ డోర్, క్రేజీడాల్, క్లిఫ్ హ్యాంగర్, నెపోలియన్, సెవెన్త్ హెవెన్, హైదరాబాద్ బ్రాండ్ విస్కీ, వీరా, బ్లామ్‌డేలను అమ్ముతున్నారన్నారు. 2019లో అపదర్మ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన బ్రాండ్లే తమ హయంలో ఇచ్చామన్నారు. మార్చిందేమి లేదని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసారని ఆరోపించారు. ప్రస్తుతం బాబు ఈ అయిదు నెలల్లో అవే బ్రాండ్లు అమ్మినట్లు తెలిపారు. గతంలో బాబు హయంలో 4380 మద్యం షాపులు, 43వేల బెల్ట్ షాపులు ఉండేవన్నారు. తాము వాటిని 2934కు తగ్గించామన్నారు. మచ్చుకు బెల్టు షాపు తమ ప్రభుత్వంలో లేదన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**పిచ్చాటూరు(శ్రీకాళహస్తి),అక్టోబర్ 18 ప్రభాతవార్త** సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు హనుమంత పురానికి చెందిన ఇరువురు శుక్రవారం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయానికి సమాచారం అందింది. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఈశాన్య రుతుపవనాల వల్ల విస్తృతంగావర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పిచ్చాటూరు పరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాడకు చెందిన మణి(54), రాము(59)లు గ్రామానికి చెందిన రైతు దామోదరం పొలాల్లో పనులు చేయటానికి వెళ్ళారు. హఠాత్తుగా వర్షం మొదలైంది. దాంతో పాటు ఉరుములు,

మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పరుగులు తీసారు. కానీ పిడుగులు వీరిద్దరిని వదలిపెట్టలేదు. ఇద్దరు స్నేహితులను పొట్టన పెట్టుకుంది. మృతి చెందిన మణికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.



సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

# గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలి: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:**గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రివర్యులు వారి నివాసంలో గిలకలదిండి. ఫిషింగ్ హార్బర్, మత్స్య శాఖ అధికారులతో హార్బర్ పురోగతి, మత్స్య శాఖ కార్యకలాపాలపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భ:గా మంత్రి వర్యులు గిలకల దిండి పిషింగ్ హార్బర్ నిర్మాణం రెండు సంవత్సరాలు అయినా ఎందుకు పూర్తి కాలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పనులు మాత్రమే అయ్యా యని ఇకపై పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మరో 18 నెలలు హార్బర్ నిర్మాణం పొడిగించాలని ప్రతిపాదనలు పంపినట్లు ఏపీ మారిటైమ్ బోర్డు ఈఈకె.వి.కె. పల్లారావు మంత్రికి వివరించారు. బ్రేక్ వాటర్ చివరలో సాంకేతిక కారణాల వలన నిర్మాణం కొంత ఆలస్యం అవుతుందని ఐఐటి చెన్నై వారిచే కొన్ని ఆకృతులు తయారుచేసి అందించే పనిలో కాంట్రాక్టర్ ఉన్నారని మంత్రికి వివరించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో భవనాల నిర్మాణానికి ఇసుక దొరకలేదని ఈ మంత్రికి వివరించారు. మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో రెండు గ్రామాలను క్లైమేట్ రెసిలెన్స్ పిషర్ మ్యాన్ గ్రామాలుగా ఎంపిక చేసామని అందులో నాగాయలంక మండలంలోని సొర్లగొంది, గుల్లలమోద ఉన్నాయని మంత్రికి వివరించారు. ఆ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఒక్కో గ్రామానికి రెండు కోట్ల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని మంత్రికి వివరించారు.

పవర్ పైనాన్స్ కార్పొరేషన్ ద్వారా డీప్సీ పిషింగ్ వెసెల్స్ కోసం టెండర్లను త్వరగా పిలవాలని ఇందుకోసం కమిషనర్‌తో మాట్లాడుతామని మంత్రి చెప్పారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీ సరిపోవట్లేదని 75 శాతం సబ్సిడీతో పడవలు, వలలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి మత్స్య శాఖ జేడికి సూచించారు. ఈ సమావేశంలో గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ ఏఈ మహేష్ పి ఎం సి కన్సల్టెంట్ శశికుమార్ ఎప్డిఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా శ్రీకాళహస్తి - నడికుడి రైల్వేలైన్ భూసమస్య: కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి-నడికూడి రైల్వేలైన్ పనులకు సంబంధించిన భూసమస్య దశాబ్దాల తరువాత పరిష్కార దిశగా అడుగులేస్తేంది. ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి, రైల్వే అధికారుల వర్చువల్ సమావేశంలో ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వేలైన్ ఏర్పాటుతో హైదరాబాదు ప్రయాణం సుమారు వంద కిలో మీటర్లు తగ్గుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే సుమారు రెండు దశాబ్దాలుగా అధికారులు ప్రతిపాదించటం కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించటం తప్ప ఈ రైల్వేలైన్ పనులు ఆచరణకు నోచుకోలేదు. ఇటీవల కేంద్రంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ఉమ్మడి ప్రభుత్వం కీలకంగా మారటంతో పలు ప్రాజెక్టులకు నిధుల వరద ప్రవహిస్తుందని చెప్పవచ్చు. ఓ వైపు కీలక, ప్రతిష్టాత్మకమైన పొలవరం, మరో వైపు అమరావతికి నిధులతో పాటు రైల్వే, విమానాశ్రయ ప్రాజెక్టు లకు నిధుల మంజూరులో కేంద్రం ఉదారంగా వ్యవహా రిస్తుంది. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిబంధకాలను గురించి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్‌గా పని చేసిన ప్రద్యూమ్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌ను ప్రశ్నించారు. ఈ భూములకు సంబంధించి కలెక్టర్ వివరిస్తూ ఇది 182 ఎకరాల డికెటి భూములని వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డును పాస్ చేయగలమన్నారు. ఈ భూములకు సంబం ధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామన్నారు. ఈ రైల్వేలైన్ నడికుడి నుంచి రాపూర్ ఎదుగా సాగుతుందనిఅక్కడ భూ సమస్య ఉన్నట్లు గుర్తించారు. కార్యదర్శి ప్రద్యూమ్న మాట్లాడుతూ ఇప్పటికే తిరుపతి హైదరాబాదు మధ్య రైల్వేల ప్రాదాన్యత పెచ్చుపెరిగిందన్నారు. తిరుపతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఉమ్మడి రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాలతో కూడా భక్తులు వస్తున్నారు. కాబట్టి ఇంకా రైళ్ళ సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నట్లు వివరించారు. ఈ భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైల్వేలైన్ పనులు పూర్తి చేయటానికి సహాకరించాలని కార్యదర్శికలెక్టర్‌కు సూచించారు. దాంతో జిల్లా కలెక్టర్ రాపూరు అధికారులతో ఈ సమస్యకు సంబంధించిన నివేదికలు కోరినట్లు తెలిసింది.





శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్

# సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలపై కేసు నమోదు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై కేసు నమోదు చేసేందుకు అవినీతినిరోధక శాఖ రంగం సిద్ధం చేసింది. పాత్రికేయ సంఘాల ఫిర్యాదుపై వారం రోజులుగా సాధారణ విచారణ చేపట్టిన ఏసీబీ ఐదేళ్ల పాటు కమిషనర్ మరి కొందరు. అధికారుల ప్రమేయంతో అవకతవకలు జరిగినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ఒక దిన పత్రిక టీవీ, ఛానల్‌కు రూ. వందల కోట్ల విలువైన ప్రకటనలు కట్టబెట్టినట్లు తేల్చింది. అప్పట్లో సమాచార శాఖలో పనిచేసిన పలువురు ఉద్యోగులను పిలిపించి విచారించి వివరాలు సేకరించింది. ఏ ప్రాతిపదికన ప్రకటనలు జారీ చేశారు? ఏబీసీ గణాంకాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? అని ప్రశ్నించగా తాము ఐ అండ్ పీఆర్ నుంచి ఏబీసీ సబ్‌స్క్రిప్షనే తీసుకోలేదని వారు సమాధానమిచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల యాజమాన్యంలోని పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఎలా ఇచ్చారు అనే అంశంపై ప్రశ్నలు వేసి ఏసీబీ సమాచారం రాబట్టింది. ప్రస్తుతం ఐ అండ్ పీఆర్ బాధ్యతలు చూస్తున్న అధికారులు, ఉద్యోగులను విచారించి, ప్రకటనల జారీకి ప్రాతిపదిక ఏంటి అనేది తెలుసుకుంది. పొరుగు సేవల ప్రాతిపదికన అనేకమందిని నియమించుకుని వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లిస్తూ వైకాపా సేవలకు వినియోగించినట్లు ప్రాథమికంగా తేల్చింది. దీనికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లోపూర్తయ్యే అవకాశముంది. ఇప్పటికే అక్రమాలకు సంబంధించి కీలక ఆధారాలను ఏసీబీ సేకరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కిందకేసు నమోదుకు సిద్ధమవుతోంది. ప్రకటనల జారీ సహా, ఇతరత్రా అన్నీ అంశాలకు సంబందించి నాటి సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ మౌఖిక ఆదేశాలే ఇచ్చేవారిని ఆయన చెప్పినట్లు చేయడం తప్ప తమకు వేరే ప్రత్నామ్నాయం లేదని అప్పట్లో పనిచేసిన కొందరు అధికారులు అన్నారు.

# పోలీసుల అదుపులో ఇద్దరు కిలాడీ లేడీలు



**రాపూరు, అక్టోబరు 18ప్రభాత వార్త** దుకాణాలలో వస్తువులు కాజేస్తున్న ఇద్దరు మహిళా దొంగలను శుక్రవారం రాపూరులోని దుకాణదారులు పట్టుకోని పోలీసులకు అప్పుచేప్పారు. పట్టణంలోని మూడు దుకాణాలలో దుకాణాల యజమానులు వ్యాపారాలలో వుండగా దుకాణాల ముందు వుంచిన నునే డబ్బాలను ఇద్దరు మహిళలు ఎత్తుకోని వెల్లిపోయారు. దీంతో నూనే డబ్బాలు మాయమవడం చూసిన యజమానులు వెంటనే ఆర్టీసి బస్టాండ్‌కు వెల్లి పరిశీలించగా వెంకటగిరి బస్సులో నూనే డబ్బాలను సీటు కింద వుంచుక్ను ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరిని పట్టుకోని రాపూరు పోలీసులకు అప్పగించారు. వీరు తమది తిరుపతి అని పోదలకూరుకు వెలుతూ తెలియక రాపూరులో దిగినట్లు చేపుతున్నారు.

# స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం జ్ఞాన ప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.



# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ కుట్రలన్నీ సమర్ధంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు.

ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు. రైతు సంఘాల నీటి సంఘాలను వైకాపా నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 28నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**-27న అంకురార్పణ, డిసెంబర్ 1న గజవాహనం, 6న పంచమీతీర్థం**



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28వతేదీ నుండి మొదలుకానున్నాయి. డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలోనే జరిపిస్తారు. నవంబర్ 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు తొమ్మిదిరోజులు ఎంతో వేడుకగా టిటిడి అధికారులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబర్ 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, లక్షకుంకుమార్చన, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2వతేదీ గజవాహనం, 3వతేదీ గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తారు. తిరుచానూరు ఆలయం పరిసరాల్లో భక్తుల వాహనాల పార్కింగ్‌కు పూడిరోడ్డు, రేణిగుంటరోడ్డు, మార్కెట్‌యార్డు ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయనున్నారు. భక్తులు సేదదీరేందుకు వీలుగా నవజీవన్ కంటిఆస్పత్రి, జడ్పీహైస్కూల్, పూడిరోడ్డులోని గోశాల వద్ద జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని జెఇఒ వీరబ్రహ్మం ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్సీబొత్స



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణతెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రావడంతో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామి వారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఆర్‌జి ఆనంద్, సినీనటుడు ఓంకార్, అశ్విన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సాంప్రదాయదుస్తుల్లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో నటి ఆశికారంగనాథం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి ఆశికారంగనాథం తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణికార్యక్రమానికి రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందినవారు హాజరై తమ సమస్యలు తెలుపుకొన్నారు. వారు ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ స్వీకరించారు. అత్యవసర సమస్యలపై సంబంధిత అధికారులకి ఫోన్ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ పార్టీ నేతలు సుందర రామిరెడ్డి, పెంటేల బాలాజీ, అన్నపూర్ణ, బయ్యవరపు నరసింహరావు పాల్గొన్నారు.

## ప్రత్యేకమైన కేసులను సిఐడికి అప్పగించాం: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన కేసులను లోతుగా విచారించేందుకే సీఐడీకి అప్పగించామని ఏపీ డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు తెలిపారు. దాదాపుగా ఆవన్ని ప్రధానమైనవన్నారు. తగిన సాక్ష్యాలు న్నాయి. అయితే ఈ ప్రధాన కేసుల్లో నిందితులుగా ఉన్నత స్థాయి వ్యక్తులు ఉన్నారన్నారు. వారిని విచారించడం పోలీసులకు కష్టమవుతందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారిని నియమించామన్నారు. రాష్ట్రంలో గంజాయి విక్రయాలు, వాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇటీవల జరిగిన మంత్రుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 450 మంది పోలీసు సిబ్బంది ఈ బృందంలో పనిచేస్తారని తెలిపారు. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తారన్నారు. గంజాయి మూలాలను వెలికి తీస్తామన్నారు. ఇప్పటికే ఐజీ రవికృష్ణను యాంటీ నార్కోటిక్ బృందానికి చీఫ్‌గా నియమించామని చెప్పారు.

## నేటి నుంచి గుంతకల్లు-చిక్‌జాజూర్ పాసింజర్ రైళ్లు నిర్ణయించిన రోజుల్లో రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా నైరుతి రైల్వే, మైసూరు డివిజన్ పరిధిలోని చిక్ జాజూర్-బాలెనహల్లి స్టేషన్‌ల మధ్య జరుగుతున్న స్టేషన్ ట్రాఫిక్ బ్లాక్ పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ప్యాసింజర్‌రైలు సర్వీసులను నిర్ణయించిన ఆయా రోజుల్లో రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి చిక్‌జాజూర్ వెళ్లే నెంబర్ 07586 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 19, 20, 21, 22, 24, 26, 27, 28, 29, నవంబర్ 01, 03, 05, 06, 07, 08, 10, 12, 13, 14, 15 తేదీల్లో రద్దు చేశారు. అలాగే చిక్‌బళ్లాపూర్ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07585 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 20, 22, 23, 24, 25, 29, 30, 31 తేదీల్లోను, నవంబర్‌లో 01, 03, 05, 06, 07, 10, 12, 13, 14, 15, 17, 19, 20, 21, 22, 24, 26, 27, 28, 29 తేదీల్లోను డిసెంబర్ నెలల్లో 01, 03, 04, 05, 06, 08, 10, 11, 12, 13 తేదీల్లో రద్దు చేశామన్నారు.

జీవించడానికి అర్హమైన వారెవ్వరూ భయపడకూడదు. భయమే అపజయాలకు కారణం.

-పుల్లర్

# ప్రకృతితో పరాచకాలొద్దు!

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని మీద ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఏనాటి నుంచో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల దగ్గర నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఇంకొక పక్కనగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దకాలంలో భారత్‌లో జనాభా మరో అదనంగా ముప్పైకోట్లకు పెరుగుతుందని, అందుకు తగ్గట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి ఎగబాకుతుంది. అందులో భాగంగానే అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వీటన్నింటికి మించి నదీలోయల్లో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. అలాంటి వాటిని నిషేధించినా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా వాహనాల సంఖ్య అంతకంతకు పెరిగి కాలుష్యాన్ని రెట్టింపు స్థాయిలో పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని ఊహించని రీతిలో పెంచుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా నవంబర్ నెల వస్తున్నదంటే ఢిల్లీతోపాటు అనేక నగరాల్లో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కేవలం వాయుకాలుష్యం వల్లనే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇక నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్ద పెద్ద నదులను మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రతపెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఆలకించేవారే లేకుండాపోయారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం పెరిగిపోతున్నది. గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా కోస్తాతీరంలో కురుస్తున్న వర్షాలు అందుకు ఉదహరించవచ్చు. మొన్న ఒక్క రోజే నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని జలదంకి గ్రామంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో కొన్ని గంటల్లోనే నలభైఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయింది. ఇక సముద్రం ఆటుపోట్లకు గురై దాదాపు ఇరవై మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకువచ్చినట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాల్లోకి కూడా నీరు ప్రవేశించింది. రానురాను ఉపద్రవాలు పెరిగిపోతూ మానవ జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యేటా సగటున మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటివల్ల లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, న్యూజిలాండ్, జపాన్, నేపాల్ లాంటి దేశాల్లో తరచుగావస్తున్న భూకంపాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. సిరియాలో భూకంపం కారణంగా తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనల వార్తలు వింటూనే ఉన్నాం. ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్బైనగరాలకు భూకంపం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాలనియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగాకృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఇలానే నిర్లక్ష్యం చేస్తే మరెన్నో విలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

# ధరల పాపం తలా పిడికెడు

**అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్ నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువుధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలినాలీ చేసుకునేవారు రెక్కాడితే కానీ డొక్కాడని వారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య.**

దామెర్ల సాయిబాబ

పదాలకన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు. మనసు కన్నా గొప్పది సంకల్పం. మనపాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్లమీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తోంది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదనిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం. అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నారు. కానీ ఇవేమీపట్టించుకునే పరిస్థితిలో దళారులులేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం వాటిని నియంత్రిస్తామని హామీలివ్వడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకుని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వం అన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులు వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలకు పంపే సంస్కృతి ఏనాటినుంచో ఆరంభం అయింది. అందుకే గతంలో ఉన్న భయభక్తులు ఇప్పుడులేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పవచ్చు. అవినీతి ఆశలో కొందరు అధికారులు చేయరాని, చేయకూడని పనులకు ఎగబడుతున్నారు. మరికొందరు బిల్లు,బెల్లు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరి కొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అయిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబసభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభం అయినది కూడా కాదు. కానీ ఈ సాంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా కొంతవరకూ అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారు. చివరికి ఈ భారం అంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీనితో ఎన్ని కేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా తనను ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకూ పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి, అదుపు తప్పడానికి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలంకూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం కందిపప్పు, మినపప్పు తదితర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పులేకాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు నూనెల వంటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. పప్పుదినుసులు సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ఈ ఏడాది అధిక వర్షాలు చీడపీడలతో మరింత పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి దీన్ని సొమ్ముచేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నోసార్లు నిత్యావసర

## ఒక్క మాట

వస్తువుల కొరతలు ఏర్పడినప్పుడు ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ధరలు అదుపుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అంతెందుకు ఆమధ్య ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రజల్లో పాలకుల పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న దశలో అప్పటితెలంగాణ ప్రభుత్వం చొరవచూపి ఉల్లిగడ్డలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి మార్కెట్లకు తెచ్చి కొంతవరకైనా అందించి ధరలను నియంత్రించగలిగింది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అయినా అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదు. ఇక బియ్యం పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. వాస్తవంగా గత నాలుగైదేళ్లుగా ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. నిల్వచేసుకోవడానికి కూడా గోదాములేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి స్థితిలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో 60 నుంచి 70 రూపాయలవరకూ అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి ధరలు నియంత్రించే విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మన పెద్దలు ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయి ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజల ఆకలి తీర్చేందుకు ఒక పద్ధతిప్రకారం కొంతవరకైనా సరుకులు అందించేందుకు ఒకవ్యవస్థను ఏర్పాటుచేసారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించి 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడంతో అనేకమంది ఆకలి చావుల బారినపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుంచి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలకారణం కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలకు ఆ కమిటీ కొన్నిసూచనలుచేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలు నేరుగా చౌక దుకాణాల ద్వారా కొంతవరకూ సరుకులు అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా కొన్ని పనులు చేపట్టడం, సరుకులు కొందరి చేతిలో నిల్వ ఉండకుండా చూడటం వంటి సూచనలు చేసింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఆ సూచనలు అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్రక్షామంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోగా ఒక్క బెంగాల్‌లో 30 లక్షలమందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తారు. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకుతీసారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలుచేస్తున్నారు. అందులో భాగంగానే 1965లో భారతఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేసారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలుచేసే ధాన్యంలో కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకిప్రభుత్వం ప్రకటించిన ధరకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలు విధించింది. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొకపక్క పేద, బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీకింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలక పాత్రవహిస్తోంది. అలాగే ధరలు అదుపుచేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందుకోసం నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చి ఆ తర్వాత రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజార్ల విధానం ప్రవేశపెట్టారు. కానీఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్‌ను నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలీ చేసుకునేవారు, రెక్కాడితే కానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!


బి.మధుపాళి

ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై అందరి హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసినా ఏదో ఒక మూలన మహిళలపై అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి. స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం. కేంద్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాలు వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండడం ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీసు, న్యాయ వ్యవస్థ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్టవేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైన కేవలం ఒక్క కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవ హక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేకాకుండా గ్రామ, గ్రామాల్లో, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళా అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైనా అడ్డుకట్ట వేయవచ్చు. ఏదిఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరి, నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై, వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలి. యావత్తు మహిళా లోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్యసాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి ఝాన్సీలక్ష్మిబాయిలా ముందుకు దూసుకువెళ్లాలి. ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణఆకృత్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించేలా రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. తమహక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మహిళలు తమ ఉనికిని గొప్పగా చాటుకోవాలి. ●



అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.

వోల్టేర్



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.

రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### పాలకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?

ప్రజలు ఎంతోనమ్మకంతో తమకేదో ఒరగబెడతారనే ఆశతో ప్రజాప్రతినిధులను చట్టసభలకు ఎన్నుకుంటుంటారు. వాళ్లు మాత్రం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుంటారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కండినిండా నిద్ర, కడుపునిండా తినలేని పరిస్థితులను కల్పిస్తుంటారు. అధికారంలో ఉన్నవాళ్లు నానా కష్టాలు పెట్టి చివరికి వారి తిరస్కారానికి గురై అధికారాన్నికోల్పోతుంటారు. తమ స్వయంకృతాపరాధంతో పాలకులు ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుంటుంటారు. అధికారానికి దూరం చేసుకుంటుంటారు. తరతరాలుగా ఇలా జరుగుతూనే ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

**ఉదయం** పూట నాన్‌స్టాప్ బస్సులు నడుపుటకు ఆర్టీసీవారు చర్యలు తీసుకోవాలి. ఉదయం ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు వెళ్లేవారు చాలా మంది ఉంటారు. నాన్ స్టాప్ బస్సులునడపటంవల్ల చాలామంది ఉద్యోగులకు సమయం ఆదా అవుతుంది. ఇక ఇతర సామాన్య ప్రజలు కూడా ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు వినియోగించుకోగలుగుతారు. కొంత చార్జీ ఎక్కువైనప్పటికీ ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు చాలా మంది వినియోగించుకోగలుగుతారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. సాయంత్రం సమయంలో కూడా నాన్‌స్టాప్ బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### విస్తరిస్తున్న వ్యాధులు

**ఇటీవల** మండల కేంద్రాలకు దగ్గర ఉన్నగ్రామాల్లో డయేరియాసోకి మరణాలు సంభవించాయి. కేవలం దీనివల్లే అయితే పేషెంట్ బంధువుల అవగాహనలోపం లేక నిర్లక్ష్యం ఉండొచ్చు. సీజనల్ వ్యాధులకు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రథమ చికిత్స, ఫీల్డ్ స్టాఫ్ జోక్యం ప్రధానం. పరిస్థితిని బట్టి దగ్గరి వైద్య చికిత్సకు తరలించాలి. చాలావరకు శృతిమించిన తర్వాత వెళ్లి వ్యాధుల స్థాయి దాటి ప్రాణాలుపోతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపం, కొన్ని మందులు సరిగా దొరక్క, కొనలేని ఆర్థిక దుస్థితి కూడా ఉండొచ్చు. వీటిని నివారించేందుకు గ్రామాల్లో హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తే చాలా ఉపయోగం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రభుత్వం అప్రమత్తం అవ్వాలి!

రాష్ట్రానికి తుఫాను ముప్పు ప్రమాదం పొంచి ఉన్నదని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షపు నీరుసవ్యంగా పారేలా డ్రెయిన్లలో పూడికలు తొలగించాలి. కుంటల కట్లను పటిష్టం చేయాలి. ఎక్కడైనా గతంలో పడిన గండ్లను పూడ్చుకుంటే యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చాలి. చెక్ డ్యాంలలో పూడికలు తొలగించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా తక్షణం పనులు ప్రారంభించాలి. ఇందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలి. వరద నీరు పంట పొలాలను ముంచెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టం గణనీయంగా తగ్గించవచ్చు. చాలా ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైనందున వ్యవసాయశాఖ రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. ఇటీవలి బుడమేరు అనుభవాలతో ప్రభుత్వం తగుజాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి

**భారత** త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅయింది. అయినా వెనక్కితగ్గని కేంద్రం ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీవిభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్నదీర్ఘకాలిక పదవీకాలం, పెన్షన్‌వంటి ఇతర ప్రయోజనాలుండవు. సాయుధదళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వ్యక్తులు కొత్తపథకం నిబంధనలతో నిరాశ చెందారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చట్టాల్లో మార్పులు రావాలి

**ఏచట్టం** అయినా వ్యవస్థ ఉన్నతీకరణకు, వ్యవస్థను విశాల పరచడం కోసం ఉపయోగపడాలి. కానీ చట్టం మనిషి పట్ల కక్ష సాధింపు చర్యలకు లేదా ఆ మనిషి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను గుప్పిట పట్టుకోవడానికి ఉపయోగపడకూడదు. అటువంటి ఒక క్రూరమైనచట్టం ఉపా ఈచట్టం ఖరీదు ఒక మనిషి నిండు జీవితం అర్థాంతరం కావడమే. ఇక్కడ విషాదం అయితే ఈ చట్టంలో కేవలం అనుమానాల ఆధారంగా నెలల తరబడి జైళ్లలో పెట్టొచ్చు అనే నిబంధన న్యాయవ్యవస్థ తిరోగమనంలో ఉంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పవన్ కళ్యాణ్‌లో మార్పును ఎలా చూడాలి!



అన్నవరపు బ్రహ్మయ్య

పవన్ కళ్యాణ్ యుటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జనసేన ప్రారంభించిన కొత్తలో చేగువేరాతనకు ఆదర్శమనే ధోరణిలో వ్యవహరించారు. జనసేనకుల టి షర్ట్‌లపైన, మోటారు వాహనాలపైన జనసేన పార్టీ ఎంబ్లమ్ కింద లేదా పైన చేగువేరా బొమ్మ ముద్రించడం అందరికీ తెలుసు. విలేకరుల సమావేశంలో కూడా తనకు చేగువేరా ఆదర్శమని ప్రకటించారు. కానీ బిజెపితో స్నేహం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆయన వ్యవహార ధోరణిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ఆ మార్పు తారాస్థాయికి చేరుకుంది. తిరుపతిలో జరిగిన సభలో తాను 21 సంవత్సరాల వయస్సు నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తికి కమ్యూనిస్టు దేశమైనా క్యూబాలో ఫెడర్ కాస్ట్రోతో కలసి సంపూర్ణ విప్లవానికి కృషి చేసిన చేగువేరా ఏ విధంగా ఆదర్శమో అర్థం కావడంలేదు. లడ్డు వ్యవహారం తర్వాత జనసేన ప్రవర్తన చూస్తుంటే లడ్డు తయారీలో చౌకరకం నెయ్యి కలపడం వల్ల ఆందోళన కంటే మించి లక్ష్యం ఏదో ఉన్నట్టు కనిపిస్తోంది. సహజంగా ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు తమ తప్పును సరిదిద్దుకోవడానికి చేస్తుంటారు. ఏదైన ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే ఆనాటి పాలకులు లేదా నాటి టిటిడి అధికారులు చేసుకోవాలి. తిరుమల లడ్డులో కల్తీనెయ్యి వాడకానికి పవన్ కళ్యాణ్ ఏమాత్రం కారణం కాదు, ఆయనకు అసలు సంబంధమేలేదు. కానీ ఆయన ఎందుకుప్రాయశ్చిత్తం చేసుకొన్నారో అర్థంకావడం లేదు. ఒకవేళ కల్తీనెయ్యితో చేసిన లడ్డు ప్రసాదంగా స్వీకరించినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నారనుకొంటే ఆయన కంటే ముందు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, అయోధ్యలో రామాలయం ప్రారంభం సందర్భంగా తిరుపతి లడ్డుప్రసాదం స్వీకరించిన లక్ష మంది భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం అనంతర తిరుపతిలో జరిగిన సభలో సనాతన ధర్మం అంశం ఒక్కసారిగా ముందుకువచ్చింది. సభలో ఆయన ఉన్నట్టుండి తమిళంలో ప్రసంగించడం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ని పరోక్షంగా విమర్శించడం చూస్తుంటే పవన్ కళ్యాణ్ పూర్తిగా బిజెపి కనుసన్నలలో ఉన్నట్టు కనిపిస్తోంది. తమిళనాట పవన్ కళ్యాణ్‌పై పోలీసు కేసు నమోదు కావడం వంటి అంశాలతో సనాతన ధర్మం పేరిట ఆయన వార్తలలో వ్యక్తిగామారారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దక్షిణాదిన ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పట్టుకోసం బిజెపి మరోసారి ప్రయత్నం ప్రారంభించినట్టు అనిపిస్తోంది. గతంలో జయలలిత మరణం తర్వాత తమిళనాట పాగా వేయాలని ప్రయత్నించిన బిజెపి అభాసుపాలైంది. ఏ విధంగానైన దక్షిణాదికి చెందిన తమిళనాడులో పట్టుసాధించాలనే లక్ష్యంతోఉంది. అయితే బిజెపికి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన 21స్థానాలకుగాను 21స్థానాలలో విజయంసాధించారు. ప్రజలలో సినిమా నటునిగా మంచి గుర్తింపు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజికవర్గాల తర్వాత ముఖ్యమంత్రి కావాలని ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాపు సామాజికవర్గానికి చెందినవాడు కావడం వంటి అనేక అంశాల నేపథ్యంలో బిజెపి పవన్ కళ్యాణ్‌ను ఎంపిక చేసుకుందనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే సామాన్యప్రజలు పవన్‌కళ్యాణ్‌వైపు చూడటం ప్రారంభించారు. ఈ సనాతన ధర్మానికి జనసేనపార్టీకి సంబంధం ఏమిటో సామాన్యులకు అర్థంకావడం లేదు. సనాతనధర్మం అనే పదంలో చాలా అంశాలు ఇమిడిఉన్నాయి. పైకి కనిపిస్తున్న తేలికైన అంశంకాదు. సనాతన ధర్మంలో మానవాళికి అనుకూలమైన సానుకూల అంశాలతోపాటు ఇబ్బందికలిగించే అంశాలు ఎక్కువ. ప్రాయశ్చిత్వంలో భాగంగా విజయవాడలో అమ్మవారి మెట్టుకడుగుతున్నఫొటో పత్రికలలో పవన్ ఫొటో ప్రచురితమైన సందర్భంలో 'ఎంత ప్రాయశ్చితపడిన నీవు మెట్లవరకే పరిమితం' మెట్టుదాటి గర్భగుడిలో ప్రవేశించలేదు అని సోషల్‌మీడియా ఒక వ్యాఖ్య వచ్చింది. సనాతన ధర్మాన్ని అనుసరిస్తే ప్రధానంగా చాతుర్వర్ణ వ్యవస్థనుఆమోదించాలి. అంటే పవన్ కళ్యాణ్ బ్రాహ్మణులు శిరస్సునుంచి క్షత్రియులు భుజాల నుంచి, వైశ్యులు ఉదర భాగం నుంచి, శూద్రులు పాదాలనుంచి ఉద్భవించారన్న సిద్ధాంతిని అంగీకరిస్తున్నారని అర్థం అవుతోంది. సనాతన ధర్మం శూద్రవర్గాలకే కాకుండా మహిళలందరికీ విద్యను నిరాకరించింది. ఇటువంటి అశాస్త్రీయ అంశాలను సనాతనంపేరిట జనసేనఆమోదిస్తుందా? వర్ణం వేరు, కులంవేరు అనేపదాలు చెప్పడానికే కానీ ఆచరణలోలేవు. సనాతనధర్మంలో విడాకులకు తావులేదు. ముక్కోటి దేవతాలలో పెళ్లిళ్లు, పిల్లలుఉన్న కథనాలు ఉన్నాయి. కానీ విడాకులకు చెందిన కథనాలు లేవు. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం మతంకంటే కులం డామినేట్‌చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ చక్కటి పేరు సంపాదించారు. తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలతోపాటుగా అనేక అంశాలపై కలెక్టర్ల సమావేశం నిర్వహించడం, పర్యావరణానికి సంబంధించి ముందుచూపు అనేక సూచనలు చేయడంద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉపముఖ్యమంత్రిగా పట్టుసాధిస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రజల దారి నుంచి సనాతన ధర్మం పేరిట దారిమళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 1972 లో కాసుబ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు, 1992లో కోట్లవిజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడుకోనేరు రంగారావు, 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయినసందర్భంలో దామోదర రాజ నరసింహులు ఉపముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఉపముఖ్యమంత్రికి లభించని గౌరవ మర్యాదలు నేడు పవన్‌కళ్యాణ్‌కు లభిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఇంచుమించు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమానంగా మర్యాదలు పొందుతున్నారు. తన సోదరుడు చిరంజీవిప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీకి, ఆ తర్వాత తాను ప్రారంభించిన జనసేన పార్టీకి వారి ప్రమేయం లేకుండా ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ముద్రపడింది. అయితే కారణాలు ఏమైనా గత అసెంబ్లీఎన్నికల్లో ఆ కులముద్ర నుంచి కొంత మేరకు బయటపడినట్లుగా ఆయనలభించిన ఓట్లశాతంచెబుతోంది. ఈస్థితిలో ప్రజలలో మరింత చొచ్చుకుపోయి ప్రజలకు చేరువకావడానికి బదులుగా సనాతనపేరిట తనవిస్తృత పరిధిని తనకు తానే కుదించుకున్నట్టు కనిపిస్తోంది. ●



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:47 AM Page 1



గుంటూరు వార్త

# గుంటూరులో 90 రోజులపాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**గుంటూరు సిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా శానిటేషన్ నిర్వహణ స్పెషల్ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం పట్ల అధికారులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. 22 మంది సీనియర్ అధికారులు ఉదయం 5.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు పారిశుధ్యం కార్మికుల హాజరు, శానిటేషన్ కార్యదర్శుల పని తనిఖీ చేయాలన్నా రు. ఇంటింటికి చెత్త సేకరణ జరగాలన్నారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. శివారు కాలనీలలో 90 రోజుల్లో స్వచ్ఛ గుంటూరుగా తీర్చిదిద్దే విధంగా శానిటేషన్ డ్రైవ్ ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే కన్నా పై విమర్శలు చేస్తే సహించం

**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణపై విమర్శలు చేస్తే సహించేది లేదని న్యాయవాది బత్తుల ఆదినారాయణ శుక్రవారం హెచ్చరించారు. నీతికి నిబద్ధతకు, నిజాయితీకి మరో పేరు కన్నా లక్ష్మీనారాయణ అని అన్నారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా కన్నా లక్ష్మీనారాయణ పలకరిస్తారన్నారు. కన్నాపై లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని న్యాయవాది, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు బత్తుల ఆదినారాయణ తెలియజేశారు.

# కడపలో నవంబర్10 నుండి ఆర్మీ రిక్రూట్‌మెంట్

**గుంటూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్ , అగ్నివీర్10 ట్రేడ్స్‌మెన్, అగ్నివీర్ 8వతరగతి ట్రేడ్స్‌మెన్ నవంబర్ 10నుంచి 15వ తేది వరకు డిఎస్ఎ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహించనుంది. అగ్నివీర్ ట్రేడ్స్ మన్ 8వ తరగతి ఉత్తీర్ణత,సర్టిఫికెట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూ ల్లు,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,అనంతపురం,వైఎస్సార్ కడప, గుంటూరు,ప్రకాశం ,చిత్తూరు,బాపట్ల,పల్నాడు,నంద్యాల తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థు లు తప్పనిసరిగా తీసుకురావలసిన డబ్ల్యూ డబ్ల్యూ .జాయిన్‌ఇండియన్ ఆర్మీ.ఎన్ఐసి.ఇన్‌లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కి సంబంధించిన అన్ని పత్రాలు,రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్,ఫెయిర్,పారదర్శ కంగా ఉంటుంది, అభ్యర్థు లు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేస్తామనే మోసగాళ్ళ నుండి జాగ్రత్తగా ఉండాలన్నారు.అభ్యర్థులు ఎలాంటి ఏజెంట్లు,ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.

# రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 18,ప్రభాతవార్త :** జిల్లాలోని దుగ్గిరాల శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో మిర్చిబస్తాలు దగ్ధం అయి నష్టం జరిగిన రైతులకు వీలైనంత త్వరగా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి క్లెయిమ్ పరిహారం అందించేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హాతో కలిసి దుగ్గి రాల్లో శుభం కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరిహారం అందజేతపై న్యూ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీ, రెవెన్యూ,అగ్నిమాపక,వ్యవసాయ మార్కెటింగ్,బ్యాంకు అధికారు లు,శుభం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంతో వీసి ద్వారా సమీక్ష నిర్వహించారు.వీసిలో కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టంపై సర్వే పూర్తిచేయడం జరిగిందని,విద్యుత్,అగ్నిమాపక,పోలీస్ తదితర శాఖలో పాటు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నుంచి అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని సోమవారం నాటికి కంపెనీ ప్రధాన కార్యాలయానికి ఫైలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుగ్గిరాల్లో కోల్డ్ స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం జరగడం వలన రైతుల మిర్చి దగ్ధమై తీవ్రంగా నష్టపోయారని,వారికి ఇన్సూరెన్స్ కంపెనీ పరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైన డాక్యుమెంట్లు ఇన్సురెన్స్ కంపెనీలు తీసుకొని సోమవారం నాటికి ఖచ్చితంగా ఇన్సూరెన్స్ ప్రధాన కార్యాలయానికి అందించాలన్నారు. క్లెయిమ్‌లకు సంబంధించి అన్ని అంశాలపై తెనాలి సబ్ కలెక్టర్ కు ఎప్పటికప్పుడు తెలియజేస్తే అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారి, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్యకేంద్ర అభివృద్ధి నిధులు స్వాహా

### -ఎంపిపి తనిఖీలో వెలుగు
### -డాక్టర్ పొంతనలేని సమాధానాలు

**దుర్గి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** దుర్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి నిధులు స్వాహా అయ్యాయి. ఆస్పత్రి వైద్యులే నిధులు స్వాహా చేసినట్లు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తనిఖీలో వెల్లడైంది. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, స్థానిక టిడిపి, జనసేన నాయకులతో ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం ఆస్పత్రి అభివృద్ధికి మంజూరు చేసిన నిధులు డాక్టర్ సైదులు ఎటువంటి వస్తువులు కొనకుండా, బిల్లులు లేకుండా డ్రా చేసినట్లు గుర్తించారు. రూ.1లక్ష 8వేల రూపాయల నిధులను స్వాహా చేసినట్లు గుర్తించిన ఎంపిపి నిధులకు సంబంధించిన బిల్లులను చూపాలని డాక్టర్‌ను కోరారు. కొనుగోలు బిల్లులు ఇంటి వద్ద ఉన్నాయని డాక్టర్ సమాధానం ఇవ్వటంతో కనీసం రిజిస్టర్లను చూపాలన్నారు. అదికూడా ఇంటివద్దే ఉన్నాయని డాక్టర్ సమాధానం ఇవ్వటంతో ఆస్పత్రి రికార్డులు ఇంటి వద్ద ఉండటం ఏమిటని వెంటనే తెప్పించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి అభివృద్ధి నిధులు అభివృద్ధి కమిటి మీటింగ్‌లో సభ్యుల ఆమోదంతోనే నిధులు ఖర్చు చేయాల్సి వుండగా, ఎటువంటి మీటింగ్‌లు లేకుండా నిధులు డ్రా చేయటం పట్ల తప్పు పట్టారు. ఆస్పత్రికి రిఫ్రిజిరేటర్ కొనుగోలు చేసినట్లు చూపిస్తున్న బిల్లు ఒక కంపెనీ అయితే ఆస్పత్రిలో ఉన్న రిఫ్రిజిరేటర్ మరో కంపెనీ ఉండటాన్ని గుర్తించారు. ఇదేమిటని ప్రశ్నించగా డాక్టర్ సైదులు పొంతలేని సమాధానం చెప్పారు. ఇదేమి పద్ధతి అంటూ ప్రభుత్వ నిధులు వాడుకొని తిరిగి ఏమిటి, నిధులకు సంబంధించిన రికార్డులను వెంటనే చూపించాలని లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయన వెంట ఎటువంటి సమాచారం లేకుండా గైర్హాజరైన హెల్త్ సూపర్‌వైజర్ ఎక్కడా అని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవటంతో ఆతనిపై చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. డాక్టర్ కనుసన్నల్లోనే కొంతమంది సిబ్బంది ఎటువంటి సమాచారం లేకుండా గైర్హాజరవుతున్నారని గుర్తించినట్లు ఎంపిపి తెలిపారు. యన్‌హెచ్‌యం నిధుల క్రింద పనిచేస్తున్న ఎఫ్ఎన్ఓ కు మూడు నెలల నుంచి వేతనం ఇవ్వటం లేదని రికార్డుల్లో తన పేరు కూడా లేదని తెలపటం పట్ల ఎంపిపి విస్మయం వ్యక్తం చేసింది. కనీసం ఆస్పత్రిలో ఇన్వెర్టర్ కూడా పనిచేయకపోవటాన్ని గుర్తించి ఇలాయితే సిబ్బంది ఎలా పనిచేస్తారన్నారు. నిధుల దుర్వినియోగం పట్ల ఆగ్రహం వ్యక ం చేసిన ఎంపిపికి అవసరమైతే ఆ నిధులు జమ చేస్తానని డాక్టర్ సమాధానం ఇవ్వటంతో టిడిపి నాయకులు లింగా రమేష్, జనసేన మండల కన్వీనర్ తోటకూర శ్రీనివాసరావులు ఉన్నారు.







డాక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపిపి

# ప్రేమజంట ఆత్మహత్య

**పెదకాకాని, అక్టోబర్18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెదకాకానిగ్రామంలో గల గ్రామంలో గల దానబోయిన సాంబశివరావు చిన్నకుమారుడు దానబోయిన మహేష్ (22), కృష్ణజిల్లా, నందిగ్రామ మండల పరిధిలోనిరుద్రవరం గ్రామానికి చెందిన నంద్రు వెంకయ్య కుమారై నంద్రు శైలు(20) హైదరాబాద్ నగంలోని ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీలో ఇద్దరు ఉదోగ్యం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఇద్దరు పరిచయం ప్రేమగా మారింది, గత పదిరోజులు క్రితం అమ్మాయి తల్లి నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, అబ్బాయి తండ్రి దానబోయిన సాంబశివరావుని నందిగామ పోలీస్‌వారు విచిరించారు. అనంతరం శుక్రవారం తెల్లవారుజామునపెదకాకానిరైల్వే స్టేషన్ సమీపంలో రైల్వేపట్టాల మీద ఈప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతిచెందిన ప్రేమజంటను చూస్తానికి పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు రైలుపట్టాల వద్దకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్ధానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేం ద్రకుమార్ సంఘటన స్ధలానికి చేరుకుని మృతిదేహాలను చూసి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యాన్ని తెలిపారు.



# మాజీ చీఫ్ జస్టిస్ అంబటి మృతి

**పొన్నూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన అంబటి లక్ష్మణరావు హైదరాబాదులోని తన నివాసంలో పరమపదించారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, వెల్లలూరు గ్రామం. అంతర్జాతీయ క్రికెటర్ అంబటి రాయుడికి స్వయానా పెద్దనాన్న. అంబటి లక్ష్మణరావు పదవీ విరమణ పొందాక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో సభలు నిర్వహించి గ్రామాల్లో శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేందుకు ఎంతో కృషి చేశారు. సమాజ చైతన్యానికి సంబంధించిన ఎన్నో సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు స్వీకరించడం ద్వారా యువత ఏ విధంగా తమ జీవితాలను నాశనం చేసుకొంటున్నారో అన్న విషయాలపై యువతకు అవగాహనా సదస్సులు నిర్వహించి వారిలో మార్పు తెచ్చేందుకు విశేషంగా కృషి చేశారు. ఎన్నికల సమయంలో ఓటు హక్కు, దానికి వున్న విలువ, ఓటును నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్ధులైన నాయకులను ఎన్నుకోవాలని పలు గ్రామాల్లో సభలు నిర్వహించి ఓటర్లలో చైతన్యాన్ని తెచ్చారు. ఈ విధంగా ఆయన సమాజాభ్యుదయం కోసం విశేషంగా కృషి చేశారు. ఆయన పదవీవిరమణ చేశాక స్వగ్రామమైన వెల్లలూరులో కొన్ని సంవత్సరాలపాటు నివాసం ఉన్నారు. గ్రామంలో కూడా శాంతి స్థాపనకు ఆయన ఎంతో కృషి చేశారని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ సందర్భంగా అంబటి లక్ష్మణరావు మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, గ్రామ సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు, బండి శివరామకృష్ణప్రసాద్(బాబు), ఇక్కుర్తి సాంబశివరావు, అనేకమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.



అంబటి లక్ష్మణరావు (ఫైల్‌ఫోటో)

# మద్యం దుఖానం ఏర్పాటులో వివాదాలు

### -తమకు వాటా కావాలంటూ జనసేన నేతల పట్టు -మూడు రోజులైనా తెరుచుకోని షాప్

**వేమూరు అక్టోబరు 18 (ప్రభాతవార్త) :** ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన లిక్కర్ పాలసీ మేరకు లాటరీ ద్వారా షపులు దక్కించుకున్న లైసెన్స్ దారులకు గ్రామాల్లో లిక్కర్ షాపుల ఏర్పాటుకు పూర్తిగా అంతరాయాలు ఏర్పడుతున్నాయి. స్థానిక అధికార పార్టీ నాయకులు తమకు షాపులో భాగస్వామ్యం ఇవ్వని ఎడల షాపులు నడిపించే ప్రసక్తే లేదని అడ్డుపడుతున్నారు. ఇప్పటికీ మూడు రోజులైనా షాపులు తెరవని పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే వేమూరు మండలంలోని చావలి గ్రామంలో వైన్ షాపు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలోని భాగస్వామి పార్టీ అయినా జనసేన పార్టీ నేతలు షాపును తెరవనివ్వ కుండా అడ్డగించారు. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు జోక్యం చేసుకున్న ఫలితం కానరాకపోవడంతో కొత్తగా ఏర్పాటు చేసుకున్న లిక్కర్ షాపుకు వచ్చినటువంటి లిక్కర్ను ఎక్సైజ్ అధికారులు పాత షాప్‌లోనే తమ స్వాధీనంలో ఉంచుకున్నా రని తెలిసింది. గత రెండు రోజులుగా అధికార పార్టీ నేతలు, ఎక్సైజ్ అధికారుల ద్వారా పలు దఫాలు చర్చలు జరిగినప్పటికీ జనసేన నేతలు తమకు వాటాలు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అసలు తమ గ్రామంలో లిక్కర్ షాపులు పెట్టొద్దని పంచాయితీ తీర్మానం కూడా చేసుకున్నా మని అందుకు విరుద్ధంగా షాపులు పెడితే పరిణామాలు మారో లాగా ఉంటాయని లైసెన్స్ దారుల ను హెచ్చరించడంతో గత మూడు రోజుల నుంచి షాపులు మూసివేసి ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విక్రయపాలసి ద్వారా ప్రభుత్వ ప్రకారంగా ఏర్పాటు చేసుకునేటువంటి షాపుల్లో కూడా అధికార పార్టీ నేతలు ఈ విధంగా అడ్డుకోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. దీనిపై వేమూరు ఎక్సైజ్ వివరణ కోరగా చావలిలో వైన్స్ షాపు ఏర్పాటుకు అక్కడ స్థానికులు కొంత వ్యతిరేకత చెబుతున్నారని గ్రామస్తుల తో మాట్లాడి ఒప్పించే విధంగా ప్రయత్నిస్తున్నా మని వివరించారు.



# 24న మెగా జాబ్‌మేళా

**గుంటూరు కలెక్టరేట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** సా ్థనిక హిందూ కళాశాల్లో జిల్లా ఉపాధి కార్యాలయం, సమర్ ్ధనం సంస్ ్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 24న మెగా జాబ్ మేళా నిర ్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రమాదేవి తెలిపారు. గుంటూరు జిల్లా పరిసర ప్రాంత యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ జాబ్‌మేళాకు ప్రముఖ కంపెనీలు అమరరాజా బ్యాటరీస్, ఆపోలో ఫార ్మసీ, ఫ్లిప్‌కార్ట్, సూర్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమాలజీ, తనిష్క్ జూ ్యవెలరీ, జయలక్ష్మి ఆటోమోటివ్స్ తదితరల కంపెనీలు హాజరవుతా యన్నారు. విద్యార్హతలను బట్టి జీతం రూ.10వేల నుంచి రూ.35వేల వరకు ఉంటుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ పిజి చదువుకున్న 18-35సంవత్సరాల వయస్సున్న నిరుద్యోగ యువతః వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్ ఆధార్, పాస్‌పోర్టుత ో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 6364867800, 6364867801, 63648 67802, 6364867803 సంప్రదించవచ్చు, అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ .ఏపి.జివోవి.ఇన్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఎన్‌సిఎస్.జివోవి.ఇన్ వెబ్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఇంకా మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 08632350060 సంప్రదించవచ్చన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడు కలెక్టర్

**నకరికల్లు, అక్టోబరు 18 ప్రభాతవార్త :** నకరికల్లులో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పర్యటించారు. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నర్సింగపాడులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదులను, పరిసరాలను ఆహ్లాదకరంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ సూచించారు. ఆర్వో ప్లాంట్ మంచినీటి వసతిని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన మంచినీటిని అందించాల న్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్ట్రర్‌లను ఆయన పరిశీలించారు. నర్సింగపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులను వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ రవి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# థియేటర్ ఆర్ట్స్ విభాగంలో ముగిసిన కార్యశాల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** వర్సిటీలోని గానగంధర్వ పద్మ విభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్ ఆర్ట్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో ఈనెల 16నుంచి జరుగుతున్న కార్యశాల శుక్రవారంతో ముగిసింది. ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మీడియా యాక్టింగ్ అన్న అంశంపై ఈ వర్క్‌షాప్ ను నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ ఎల్.వి.భూషణరావు తెలిపారు. ఈ శిక్షణ కార్యశాలకు హైదరాబాదు నుండి డాక్టర్ సిహెచ్ నటరాజ్ మూర్తి తరగతులు నిర్వహించార. రెండవ కోర్సు 2వ సంవత్సరం పాఠ్యాంశాల్లో భాగంగా తరగతులు నిర్వహించి విద్యార్థులకు రేడియో, టివి, సినిమా, రంగస్థలం మొదలైన మాధ్యమాల మీద ఏ విధంగా నటించాలో వివరించారు. ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి ఈశిక్షణ శిభిరాన్ని పర్యవేక్షించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్కియాలజీలో కోటేశ్వరరావుకు పిహెచ్‌డి ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** వర్సిటీలోని ఆర్కియాలజీ విభాగంలో పరిశోధన చేసినందుకు కోరే కోటేశ్వరరావుకు డాక్టర్ డిగ్రీని ప్రధానం చేశారు. ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ ద మైనర్ డైనస్టిస్ ఆఫ్ కాకతీయాస్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు కోటేశ్వరరావు ఆర్కి యాలజీ విభాగంలో పిహెచ్‌డి డిగ్రీని ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. కోటేశ్వరరావుకు పరిశోధన పర్యవేక్షకులుగా డాక్టర్ ఈ.వి.పద ్మజ వ్యవహరించారు.


# గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ

**కర్లపాలెం, అక్టోబర్18, ప్రభాతవార్త:** గ్రామాలను అభివృద్ధి చేయడము కోసమే పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కర్లపాలెం ఎంపిటిసి తాంద్ర సాంబశివరావు అన్నారు. శుక్రవారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో వెన్నలగంటి నగర్‌లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్ శంకుస్థాపన పూజ కార్యక్రమంలో ఎంపిడివో ఏ శ్రీనివాసరావుతో కలిసి తాంద్ర సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధి కోసం పదిహేను లక్షల రూపాయల నిధులను ఎన్‌ఆర్‌జిఎస్ గ్రాంట్స్ తరపున ఇచ్చిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు, సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, ఎన్‌ఆర్‌జిఎస్ ఏపిఓ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, బీసాబత్తుని గోపి, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, నర్రావుల బ్రహ్మయ్య, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెదవడ్లపూడి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**మంగళగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** వాల్మీకి బోయ మహర్షి జయంతిని రాష్ట్రపండువగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గురువారం రాత్రి మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో శివాలయం సెంటర్లో వాల్మీకి మహర్షి విగ్రహానికి జవ్వాది కిరణ్‌చంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి బోయ సంఘస్థు ల ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతర కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రాష్ట్రపండుగ గా టిడిపి ప్రభుత్వం ప్రకటించడంతో వాల్మీకి బోయ కుల సంఘస్థు లు టిడిపి ప్రభుత్వానికి ప్రతే ్యక ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల బిసి సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, పట్టణ బిసిసెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, మండల క్రిస్టి యన్ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డేశ్వరం రాజారావు, గ్రామపార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాజీ సర ్పంచ్ లు అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, కొడవలి ఆనంద్, యేమినేని సుధాకర్, ముతకన హరినాథ్, శివలాల్, వెంకటకృష్ణ, కటారి సాంబయ్య, మినుగుల వెంకటేష్, మాధవరెడ్డి క్రీస్తురాజు, గడ్డిపాటి సాంబశివరావు, సారంగపాణి, లింగినేని కృష్ణ, బొమ్మినేని రాజా, ధనరాజ్, ఓంకార్ , చక్రాల శ్రీరామయ్య, విరపన శివ, నరేంద్ర, పవన్, మంగారావు, తిరుమల, తొడిమెల గోపాలకృష్ణ, మళ్ళ నాగరాజు, ఆదిత్య, నటరాజ్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# రూ.98కోట్లు నిధులు మంజూరు హర్షనీయం

### -బిజేపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు

**గుంటూరు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** దశాబ్ధాలుగా నగర ప్రజలుఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న శంకరవిలాస్ బ్రిడ్జి విస్తరణ పనులకోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరి రూ.98కోట్లు నిధులు మంజూరుచేయడం హర్షనీయమని బిజేపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు కొనియాడారు. స్థానిక శంకర్‌విలాస్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం 4వ మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్ ప్రధాన కార్యదర్శి పెది ్దంటి శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో మోడీ, నితిన్ గడ్కరి చి త్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జూపూడి రంగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తుందని కేంద్రం ఇచ్చిన నిధులతో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధానికి విశాఖ రైల్వే జోన్ పోలవరం ప్రాజెక్టు కు ఇతర ముఖ్యమైన అన్ని ప్రాజక్టులకు కేంద్రం తమవంతు సహకారాన్ని సంపూర్ణంగా అందజేస్తుం దన్నారు. నగరాభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కొనసాగుతుందన్నారు. బ్రిడ్జి విస్తరణ పనులుపూర్తయితే నగరవాసుల ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గుతాయన్నారు. దీనికనుగుణంగా ముఖ్య ప్రధాన రహదారులు కూడా విస్తరణ చేయాల్సి ఉందన్నారు. మోడీ, నితిన్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలు చేశారు. అనంతరం లడ్డులను పంపిణీచేశారు. 4వ మండల అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పెది ్దంటి శ్రీకృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తూరు వెంకట సుబ్బారావు, తాడూవాయి రామకృష్ణ, ప్రతాప ప్రసాదు ఆవుల వేంకటేశ్వరరావు, పెసల వెంకటేశ్వరరావు, స్టాలిన్, జితేంద్ర గుప్తా, పార్ధసారధి, చంద్రశేఖర్, సురేష్ చౌదరి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్‌ఎంఈ ల అభివృద్ధిపై భేటీ

**గుంటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈ లను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు పేర్కొన్నారు. సెక్రటేరియట్‌లోని పరి శ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎన్.యవరాజ్‌ను శివశంకర్ మర్యాద పూర్వకంగా కలసి భేటీ అయ్యారు. ఎంఎస్‌ఎంఈ ల ద్వారా యువతకు ఉపాధి కల్పనతో పాటు, యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సి న చర్యలతోపాటు పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. ఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ కు యువరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజలపై రూ.8 వేల 114 కోట్ల విద్యుత్ భారాలు

**అమరావతి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలపై రూ.8114 కోట్ల రూపాయల విద్యుత్ భారాలు వేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారని సిపిఎం నాయకులు అన్నారు. శుక్రవారం నాయకులు బి.సూరిబాబు, దారా ప్రసాద్, ఎస్.రాజకుమార్, ఎం.సుబ్రహ్మణ్యం, సి.హెచ్.మురహరి, పి.సత్యనారాయణ, ఎస్.కె.రఫీ తదితరుల ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల భారాలకు నిరసనగా ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిత్యావసర ధరలు సామాన్యునికి అందుబాటులో లేవని, ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఇవి కాక ఎనిమిది వేల కోట్లను విద్యుత్ ఛార్జీలను వడ్డించేందుకు ట్రూఅప్ సర్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం సిద్ధం కావడం దారుణమన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏవీ కనిపించకపోగా అధిక ధరలు, విద్యుత్ భారాలతో ప్రజలను వేధించడం అన్యాయంగా ఉందని నాయకులు పేర్కొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:44 AM Page 1



# రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి, మునిపల్లె, బ్రాహ్మణకోడూరు గ్రామంలో ఆయన పాల్గొని పలు రోడ్లు, కాలువల నిర్మాణానికి శంఖుస్థానలు చేశారు.ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడాతూ. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిస్థాయిలో కుంటుపరిచిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 30వేల పనులు చేపట్టేందుకు నూరుశాతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిధులను వినియోగిస్తున్నామన్నారు. రూ.4,500కోట్లతో మూడువేల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. 500కిలో మీటర్ల మేర తారు



రోడ్లు, 25వేల గోకులాలు, 10వేల వాన నీటి సంరక్షణ కంధకాలకు శంఖుస్థాపనలు చేస్తున్నట్లు చెప్పారు. ఈపనులన్నీ జనవరి లోపు పూర్తి చేసే విధంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మండలంలోని మునిపల్లె గ్రామంలో రూ.4లక్షలు, మామిళ్ళపల్లి గ్రామంలో రూ.13.50లక్షలు, బ్రాహ్మణకోడూరు గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేసేందుకు శంఖుస్థాపన చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, మొవ్వా వెంకటకృష్ణ, బుడ్డా శివమ్మ, వేజండ్ల సామ్రాజ్యం, పఠాన్ బాషా, గరిగంటి సాయిబాబు పాల్గొన్నారు.

# అరాచకత్వాన్ని సహించలేకనే జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు: జీవి

**వినుకొండ, అక్టోబర్18,ప్రభాతవార్త:** జగన్‌రెడ్డి అరాచకత్వాన్ని సహించలేకనే ప్రజలు బుద్ధి చెప్పారని అయినా జగన్ తన వక్రబుద్ధి మార్చుకోవడం లేదని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం



మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశం నందు ఎమ్మెల్యే జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూనాలుగు నెలల కూటమి పాలనలో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి చెందడాన్ని జగన్ జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మద్దతి మార్చుకోవాలని హితవు పలికారు. పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమం నందు చురుగ్గా పాల్గొనాలని, కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, మంచి గుర్తించి ప్రజలకు తెలియజేయాలని సమావేశం నందు సీఎం దిశానిర్ధేశం చేశారని జీ.వీ తెలియజేశారు.

# కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నిలచిన వర్షపు నీరు

**గురజాల, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** గురజాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరింది. లక్ష్మీటాకీస్ సెంటర్లోని గుంటూరు – మాచర్ల హైవే రోడ్డుపైకి నీరు రావడంతో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రోడ్లపైన నీరు లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించండి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** అనారోగ్యంతో వైద్యశాలకు వచ్చే రోగులకు చిత్తశుద్ధితో వైద్యసేవలను అందించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామం లోని విలేజ్ క్లినిక్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందితో మాట్లాడారు.



ప్రతినిత్యం ఎంత మంది వైద్యశాలకు వచ్చి సేవలు పొందుతున్నారు. రోగులకు అందిస్తున్న సేవలు తదితరాలను అడిగి తెలుసుకొన్నారు. వైద్యశాలలో సిబ్బంది రోగుల పట్ల సామరస్యభావన కలిగి ఉండాలన్నారు. వివిధ రకాల వ్యాధులతో వైద్యశాలకు వచ్చే రోగులను ప్రేమ పూర్వకంగా పలకరిస్తే బారిలో సగం రోగం గ్గిపోతుందన్నారు. ఏది ఏమైనా మంచి సేవలను అందించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మొవ్వా వెంకటకృష్ణ, బండ్లమూడి బాబూరావు తదితరులున్నారు.

# మునగాకుతో ఎన్నో ప్రయోజనాలు

**అమృతలూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** పోషక విలువలు కలిగిన మునగాకుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అమృతవాణి తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామాజిక వేటలో భాగంగా మునగకుతొ తయారు చేసిన వంటకాల ప్రయో జనాలు గురించి తెలిపారు. కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ అమృతవాణి మాట్లాడుతూ మునగకులో విటమిన్ ఏ అధికంగా ఉంటుందని దీంతో కంటిచూపు మెరుగుపడుతుందని చెప్పారు. పోలిక్ యాసిడ్, బి కాంప్లెక్ విటమిన్స్ ఎక్కువగా ఉన్నయని తెలిపారు. ఎముకల పుష్టికోసం అవసరమైన కాల్షియం ఉందని, నరాల బలహీనత, కీళ్ల నొప్పుల నివారణకు మునగాకు ఉపయోగపడుతుందని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు దుర్గ, సజన, భాగ్యలక్ష్మీ, గోవిందమ్మ, రాణి, జయశ్రీ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు గీతాంజలి విద్యార్థికి చోటు

**వినుకొండ, అక్టోబర్18,ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి లీడ్ స్కూల్‌కు చెందిన 2 తరగతి విద్యార్థిని అన్నా జ్నానషిఖ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు పేరు సంపాదించుకుంది. 60 సెకన్ల సమయంలో



170 సార్లు హోలా స్పిన్స్ చేసి ఈ ఘనత సాధించినట్లు ప్రిన్సిపాల్ టి. కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థిని అన్నా జ్నానషిఖను స్కూల్ కరస్పాండెంట్ వై.ఎస్ కిషోర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చొరవతో డొంకరోడ్డుకు మోక్షం

**రెంటచింతల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** గాలి పీలిస్తే గండం, ముక్కు మూస్తే ఉండం అన్నట్లుగా తయారైన డొంకరోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. వివరాల్లోకి వెళితే మేజర్ పంచాయతీ రెంటచింతలలో ఓ వైపు ఆర్సీఎం చర్చి, మరో వైపు లూథరన్ చర్చిలు ఉన్నాయి. ప్రతి ఆదివారం ప్రార్ధనలు నిమిత్తం భక్తులు ఆయా చర్చీలకు వెళ్తుంటారు. అలాగే పాదచారులు కూడా నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఆ రోడ్డు నిండా చెత్తాచెదారంతోపాటు బహిర్భూమికి వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మే 13న ఎన్నికల రోజున ఆ ప్రదేశం వద్ద ఆగి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న క్రమంలో ముక్కుపుటాలు అదిరిపోయే కంపుతో వేరేచోటకు వెళ్లారు. 150 మీటర్ల పొడవు, 3.75 మీటర్ల వెడల్పుండే ఈ రోడ్డుకు రూ.10 లక్షలు కేటాయించడంతోపాటు మోక్షం కలగడానికి ఎమ్మెల్యే చొరవే కారణమంటూ అటు క్రైస్తవ భక్తులు, ఇటు పాదచారులు మెచ్చుకుంటున్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి

**వినుకొండ, అక్టోబర్18,ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం అదుపు తప్పి ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగులవరం సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన మృతురాలు వినుకొండ మండలం గోకనకొండ పాఠశాల నందు పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# రూ.50లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

**దుర్గి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** పల్లెపండుగ గ్రామ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా రూ.50లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. రూ.15లక్షలతో కోలగొట్లలో, రూ.10లక్షలతో లక్ష్మీపురంతండాలో, రూ.5లక్షలతో కాకిరాలలో, రూ.10లక్షలతో మించాలపాడులో,



మరో రూ.10లక్షలతో జంగమహేశ్వరపాడులో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, టిడిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి జానకిరామయ్య, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, యాగంటి నరేష్, ఎవో శివ ప్రసాద్, ఎపివో గంగనబోయిన చిన్నవెంకటేశ్వర్లు, పిఆర్ఎఈ హనుమంతరావు, ఆయ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, యన్ఆర్ఈజియస్ సిబ్బంది

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నూజెండ్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** మండలంలోని గురప్పనాయుడుపాలెం, ముప్పరాజువారిపాలెం, గాంధీనగర్, నూజెండ్ల గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథకం ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపిడివో ఉమాదేవి, ఎంపిపి



మేడం జయరామిరెడ్డి ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఇంఛార్జి ఈవోపిఆర్డి ప్రభాకర్‌రావు, ఏపీవో ఆంజనేయులు, పంచాయితీ ఏఈ అల్లాభక్షు, కార్యదర్శులు, నాయకులు గంగినేని ఆంజనేయులు, బొట్ల అంజయ్య, లగడపాటి సూరి, బేతపూడి చిరంజీవి, ప్రసాద్, రమేష్, పంచాయితీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడప దర్గా ఉరుసు ఉత్సవాలకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఆహ్వానం



**చిలకలూరిపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:** నవంబర్16నుండి 20వ తేదివరకు జరగనున్న కడప అమీన్ పీర్ దర్గా ఉత్సవాలకు శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌కు శుక్రవారం కమిటి సభ్యులు హజరత్ ఖ్వాజా సయ్యద్‌ఫా మరియు వారి శిష్యబృందం ఆహ్వానపత్రికను అందించి ఆహ్వానించారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగ పర్చుకోవాలి : తహశీల్దార్

**యడ్లపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం అదేశాలను సారంగా గ్రామాలలో రెవిన్యూ సదస్సుల నిర్వహణ నేటి నుండి ప్రారంభించటం జరిగిందని, కావున రైతులు తమ సమస్యలను సదస్సులలో అర్జీల రూపంలో తెలియజేసి వాటికి పరిష్కారం పొందాలని తహశీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో శుక్రవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఇందులో మొత్తం 25 అర్జీలు రావటం జరిగిందని, ఇందులో ప్రధానంగా భూ కొలతలు మార్పులు, మ్యూటేషన్‌కు సంబంధించి, జాయింట్ ఎల్‌పీ నెంబర్లు, నోషనల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా మార్పు చేయుట తదితర అంశాలపై రైతులు వారి సమస్యలను తెలపటం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అనురాధ, మండల సర్వేయర్ సురేంద్రనాద్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# బలిజేపల్లిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

**వేమూరు అక్టోబరు 17 (ప్రభాతవార్త) :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలిజేపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయితీ సర్పంచ్ బొజ్జ వెంకాయమ్మ పంచాయితీ పాలకవర్గ సభ్యులు సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం ద్వారా మంజూరైన 20లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ వెంకాయమ్మ తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దొప్పలపూడి సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ



వెంకటేశ్వర్లు, విశ్వం, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం సత్యనారాయణ, పరిసా సాంబశివరావు, పిఓఆర్‌డి శేఖర్, గ్రామ కార్యదర్శి సింధుజ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

**నాదెండ్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం 132 కెవిసబ్‌స్టేషన్ బస్‌బే మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2గంటలవరకుధనలక్ష్మీ కాటన్ మిల్‌రోడ్, శివస్వాతి టెక్స్‌టైల్స్, వసంత స్పిన్నింగ్‌మిల్, తిరుమల కాటన్, కల్పతరువు స్పిన్నింగ్ మిల్లు పరిశ్రమలకు మరియు యడ్లపాడు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

**చిలకలూరిపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు టౌన్2 పరిధిలోని

గుండయ్యతోట, ఆవులదొడ్డి పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పశువుల రక్షణకు ఎతగానో ఉపయోగ పడతాయి : ఏపివో

**యడ్లపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** పాడి పశువుల పెంపకం దారులు వారి పాడి పశువుల రక్షణ నిమిత్తం ప్రభుత్వం చేపట్టిన క్యాటిల్ షెడ్‌లు ఎంతగానో ఉపయోగ పడతాయని ఏపివో మురళి అన్నారు. మండల కేంద్రం యడ్లపాడు, గుత్తావారి పాలెం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం క్యాటిల్ షెడ్‌ల శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా 2.3లక్షల రూపాయలతో నిర్మించే క్యాటిల్ షెడ్ ఇందులో పది శాతం లబ్దిదారుని వాటా కాగా మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం సబ్సీడి రూపంలో లబ్దిదారునికి అందజేస్తుందని, ఈ పథకంలో భాగంగా గొర్రెలకు, కోళ్లకు షెడ్లును సబ్సిడీ ద్వారా నిర్మించు కొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినదని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అదేవిధంగా గుత్తావారి పాలెం గ్రామంలో 5లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డుకు శంఖు స్ధాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడివో హేమలతాదేవి, పిఎస్ శశికళ, ఎన్‌అర్‌జిఎస్ టిఎ మాధవి, పంచాయితీ ఉపసర్పంచ్ గోనుగుంట్ల హరి బాబు, గ్రామ టిడిపి నాయకులు పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, రత్తయ్య, గోనుగుంట్ల కిరణ్, పోపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన ఆర్జేడి

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అభ్యసనా సామర్ధ్యాలను పెంపొందించేందుకు ముందుగా ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్జేడి బి.రామలింగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ పరిధిలోని విఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఎస్‌ఆర్ కళాశాలలో నాలుగు జిల్లాలు(గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం)జిల్లాలలోని సుమారు 250మంది ఉపాధ్యా యులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం ఆరు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో సామర్ధ్యాలను పెంపొందించేందుకు ముందుగా ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సపోర్టింగ్ ఆంధ్రా లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్(సాల్ట్) రూపొందించిందన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ పొందే ఉపాధ్యాయులకు వసతులు, తదితర సౌకర్యాలను పరిశీలించేందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆర్జేడి వెంట మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి తదితరులున్నారు.



# ప్రతిభా అవార్డుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -స్పెల్టో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ నేషనల్ ప్రతిభా అవార్డుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్(స్పెల్టో) అధ్యక్ష, గౌరవాధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఈ నెల 20వ తేదీన గుంటూరు ఎసి కళాశాల ఆడిటోరియంలో జరిగే ప్రతిభా అవార్డుల కార్యక్రమానికి అవార్డులకు ఎంపికైన వారందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో ప్రతిభ కలవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే స్పెల్టో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ రంగంలో ఉన్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపునిచ్చి గౌరవిస్తున్నాయన్నారు. అయితే ప్రైవేట్ రంగంలో కూడా ఎంతో మంది ప్రతిభ వున్నవారు ఉన్నారన్నారు. వారిని ప్రోత్సహించాలన్నదే సంస్థ ప్రధానోద్ధేశమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మలినేని విద్యాసంస్థల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు, గుంటూరు పశ్చిమ, గూంటూరు తూర్పు, ప్రత్తిపాడు, తాడికొండ ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, బి.రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌లు పాల్గొంటారని వారు తెలిపారు. సమావేశంలో స్పెల్టో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి విల్సన్, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నాగరాజు, జనరల్ సెక్రటరీ రాకేష్, తదితరులున్నారు.



# ప్రాంగణ ఎంపికలలో మిట్టపల్లి కళాశాల విద్యార్థుల హవా

**యడ్లపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలోకళాశాల విద్యార్ధిని, విద్యార్ధులు తమహవా చాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ మరియు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సంయుక్త అధ్వర్యంలో బిటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్ధిని, విద్యార్ధులకు టాప్ ఎకాడమీ కంపెనీ నిర్వహించారు. ఇందులో బిటెక్ నాలుగువ సంవత్సరం చదువుతున్న సిఎస్ఇ, ఎఐ, ఐటి, ఇసిఇ బ్రాంచ్ విద్యార్ధిని, విద్యార్ధులు టాప్ అకాడమీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక పరీక్షలో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభ కనపరిచారు. ఇందులో 16మంది ఎంపికైనారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం సుమారు 3నుండి5.5లక్షల వరకు ఉంటుందని కంపెనీ హెచ్ అర్ ప్రతినిధులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఎమ్‌బివి సత్యనారాయణ ఎంపికైన విద్యార్ధినీ, విద్యార్ధులను అభినందించి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచములో రాణించాలంటే అధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చాలని అయన అకాంక్షించారు. కార్యక్రమంలో ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కేంద్రం ప్రారంభం

**గుంటూరు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మార్చి 2025లో జరగనున్న కృష్ణగుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం గుంటూరు నగరం పొన్నూరురోడ్డులోని టార్గెట్ ఐఎఎస్ అకాడమీ కార్యాలయంలో ప్రారంభించినట్లు హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుంచి రాత్రి 8గంటలవరకు పట్టభద్రులకు ఓటు దరఖాస్తు ఫారం 18ని ఆన్‌లైన్ నమోదు చేస్తామన్నారు.2019మే లోగా ఏదైనా డిగ్రీ డిప్లొమా పూర్తిచేసిన వారంతా ఓటు నమోదుకు అర్హులున్నారు.ఆసకిగల గ్రాడ్యుయేట్స్, డిప్లొమా హోల్డర్స్ ఓటు నమోదు కేంద్రానికి వస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని గుమ్మ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

# అధిక ధరలకు మద్యం అమ్మకాలు

**దుర్గి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** దుర్గిలో నూతనంగా ఏరా ్టు చేసిన మద్యం షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. యంఆర్పీ ధర కన్న రూ.10 నుంచి రూ.20లు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. రూ.130లు యంఆర్పీ ఉన్న మద్యం బాటిల్ ధర రూ.140, రూ.150లు ఉన్న మద్యం బాటిల్ ధర రూ.160లు, రూ180లు ఉన్న మద్యం బాటిల్ ధర రూ.200లకు విక్రయించటం పట్ల మద్యం ప్రియులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 9:41 AM Page 1



# కూటమి పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం : ఎమ్మెల్యే అరవిందబాబు



**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** కూటమి పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లా ఎం.పి.లు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే అరవిందబాబు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించారు. ఎన్నికల మేనిఫెస్టో అమలుతో ధైర్యంగా ప్రజల్లోకి పార్టీ నాయకులు వెళ్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. చెత్త పన్ను రద్దు చేశామన్నారు. మత్స్యకారులకు సంబంధించి 217 జీవో రద్దు చేశామన్నారు. స్వర్ణకారుల కార్పోరేషన్ పెట్టామన్నారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో వాటాలు ఇవ్వడం జరిగిందన్నారు. అర్చకుల జీతాలు, నాయీ బ్రాహ్మణుల జీతాలు పెంచామన్నారు. కార్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ సందర్భంగా వివరించారు.

# భూసమస్యలని పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి : జిల్లా సంయుక్త కలెక్టర్



**బాపట్ల,అక్టోబర్18,ప్రభాతవార్త:** భూమి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్యాలయాలకు వచ్చే వారి పట్ల నిర్లిప్తంగా ఉండరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల సమస్యలు క్షుణంగా పరిశీలించిన తదుపరి నాణ్యతతో పరిష్కరించాలన్నారు.నాణ్యతతో పరిష్కారం కాని అర్జీలన్నీ పునరావృతం అవుతున్నాయని తెలిపారు.ప్రజలు సంతృప్తి చెందేలా వారి అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు.ఒకే ప్రాంతం నుంచి పలుమార్లు అర్జీలు వస్తుంటే కలెక్టరేట్‌కు సమాచారం ఇవ్వాల న్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల సమస్యలు పరిష్కరించ డంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామ న్నారు. రెవెన్యూ అధికారులు,సిబ్బంది డిప్యూటేషన్ కావాలని సిఫార్సులు చేస్తే సిసిఎల్ఏకు సరెండర్ చేస్తామని స్పష్టం చేశారు .రేషన్ దుకాణాలలో సమస్యలపై నమోదైన 142 అర్జీలను పరిష్కరించాల న్నారు.చౌక దుకాణాలలో ఖాళీలను షేడ్యుల్ ప్రకారం భర్తీ చేయాల న్నారు.ఖరీఫ్ సీజన్‌లో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించా లని ప్రభుత్వం లక్ష్యం కాగా ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మంచి ధర కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు షేడ్యుల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఇందుకోసం ముందస్తుగానే ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు.నీటి తీరువా చెల్లింపులు పంట కాల్వలపై ఆదారపడి సాగు చేస్తున్న రైతులను ఓటరు జాబితాలో చేర్చాలన్నారు..నిటి సంఘాల ఎన్నికలలో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారిలో నిర్లిప్తతంగా ఉండవద్దని ఆయన హెచ్చరించారు..గుంటూరు పరిధిలోని శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు.నవంబర్ ఆరో తేదిలోగా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలన్నారు.పాత గుంటూరు జిల్లా పరిధిలోని మండలాలకు ఈ నోటిఫికేషన్ వర్తించనుంద న్నారు .జాతీయ రహదారుల భూసేకరణలో బాధితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు.నష్టపోయిన రైతులకు మానవతా దృక్పదంతో పరిహారం అందేలా చూడాలన్నారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ చేయాలని జిల్లా కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు.నీటి సంఘాల పరిధిలోని భూములు అధిక స్థాయిలో ఆక్రమణకు గురయ్యాయన్నారు. తక్షణమే ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు.పి.ఓ.టి చట్టం ఉల్లంఘన కింద 613.07ఎకరాల భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లాయని పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్టీలలో 50సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించినందున ఆధార్ కార్డులు,జనన ధ్రువీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.భూముల సర్వే తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆయా శాఖల జిల్లా అధికారులు,బాపట్ల,చీరాల, రేపల్లె ఆర్డీవోలు, తాహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి రెంటచింతల రాక

## - రూ.50 లక్షల సిసి రోడ్లకు భూమిపూజ



**రెంటచింతల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు రెంటచింతల, పాలువాయి గేటు గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెదేపా మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డిలు చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆల్‌ఫోర్స్ పాఠశాల వద్ద రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్లు, సుబ్బన్న తోటలోని వెంకటేశ్వరస్వామి వీధిలో సీసీ రోడ్డుకు రూ.15 లక్షలు, ఆర్సీఎం, లూథరన్ చర్చిల మధ్య డొంక రోడ్డుకు రూ.10 లక్షలు, అలాగే పాలువాయి గేటు గ్రామంలో సచివాలయం సమీపంలో సీసీ రోడ్డుకు రూ.10 లక్షల కేటాయించారని, వాటి నిర్మాణానికి భూమపూజ చేయనున్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు శుక్రవారం ఏపియుడబ్ల్యూజే నాయకులు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. నాయకులు భువన, నాగరాజు, జగన్‌మోహన్‌రెడ్డి , సైదా, బుజ్జిబాబు, అప్పారావు, కోటేశ్వరరావు చారి తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీని కల్పించాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అన్ని విద్యాసంస్థల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా వివిధ కారణాలతో ఆగిన అక్రిడేషన్లు వేగంగా ఇవ్వాలని కోరారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవలో ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్‌లు, మెడికల్ ఇన్సూరెన్స్ అనుసంధానంగా ఉంటాయని, వారి కుటుంబాలకు వెసులు బాటును కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబును వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ ఖచ్చితంగా జర్నలిస్టులకు మద్దతుగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొని సహకరిస్తామని తెలిపారు.



# సీనియర్ అకౌంటెంట్‌గా కె.సుబ్బారావు

**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారిగా కె.సుబ్బారావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. నూతన పల్నాడు సర్కిల్‌కి సీనియర్ అకౌంట్స్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావుకు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అకౌంట్ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రూరల్ ఏఏఓ చంద్రశేఖర్, వినుకొండ ఇన్‌చార్జి డేవిడ్, నరసరావుపేట ఇన్‌చార్జి ఓబి వెంకటేశ్వరరావు, పిడుగురాళ్ళ ఏఏఓ సందీప్‌కుమార్, మాచర్ల ఏఏఓ చంద్రశేఖర్ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీనియర్స్ అకౌంట్స్ అధికారి కె.సుబ్బారావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలియజేశారు.

# వైకాపా పార్టీలో సామాజిక న్యాయం లేదు : కొమ్మాలపాటి

**రొంపిచర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో సామాజిక న్యాయం ఎక్కడా కనిపించడం లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాల వారీగా కోఆర్డినేటర్లు ఆ పార్టీకి నియమించారని అయితే ఎక్కడా ఎస్.సి, బిసి సామాజిక వర్గాలకు పదవులు కేటాయించలేదన్నారు. ఉమ్మడి కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో వైకాపా అధినేత తమ సొంత సామాజిక వర్గానికే పెద్దపీఠ వేశారన్నారు. వైకాపాలో ఎస్.సి, బిసి వర్గాలకు సముచిత స్థానం లేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే బలహీన వర్గాలకు సంబంధించి వైకాపా నాయకులు ఉపన్యాసాలు చేస్తారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



**నగరం(నిజాంపట్నం), అక్టోబరు 18, ప్రభాతవార్త :** గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలలోని ప్రజలకు కనీస అవసరాలైన రోడ్లు, తాగునీరు, ఉపాధి, పక్కా భవనాలు ఏర్పాటు చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పల్లె పండుగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామాలలో నివశిస్తున్న ప్రజలకు కనీస వసతులు కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మత్తి భాస్కర్, మేకా శివరామకృష్ణ, ఉదయకృష్ణ, గోపరాజు, లుక్కా గుదారంకయ్య, పిన్నిబోయిన చింతారావు, సమ్మెట చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**నిజాంపట్నం, అక్టోబరు 18, ప్రభాతవార్త :** పేద బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి నిజాంపట్నం మండల శాఖ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లపట్లలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓగిబోయిన రామకృష్ణ, ఓగిబోయిన వెంకటరమణారావు, మాజీ ఎంపిటిసి ఓగిబోయిన వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ సాహిత్య సమ్మేళన్ 33వ జాతీయ సమ్మేళనం

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 18,ప్రభాతవార్త :** అఖిల భారతీయ సాహిత్య సమ్మేళన్ 33వ జాతీయ సమ్మేళనం అవార్డుల ప్రధానోత్సవ సభ ఈనెల 20వ తేది నెల్లూరులో జరుగుతుందని,అందులో గుంటూరు నగరానికి చెందిన కవి,రచయిత సయ్యద్‌జానీభాషాకు "సమన్వయ శ్రీ"అవార్డు బహుకరించడం జరుగుతుందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెరుగు రామకృష్ణ గురువారం తెలిపారు.వృత్తిరీత్యా వాణిజ్య పన్నుల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న జానీభాషా రచించిన కవితలు,రచనలు పలు పత్రికల్లో ప్రచురితమైనాయి.గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం,పలు కళా సంస్థలచే పురస్కారాలు పొందారు.ప్రస్తుతం అనేక సాహిత్య,సాంస్కృతిక సంస్థల్లో కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి తెదేపా కృషి



**వెల్దుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హనుమాపురం, మరసపెంట తండాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లకు అంకురార్పణ జరిగింది. రెండు తండాల్లో కలిపి రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి కుర్రి శివారెడ్డి తెలిపారు. మాజీ జడ్పీటీసీ కళ్లం రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ ద్వారా గిరిజనులకు రానున్న రోజుల్లో అనేక మేలులు జరగనున్నాయని అన్నారు. ఉపాధిహామీ నిధుల ద్వారా ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాదరావు, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, లక్ష్మణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఇన్‌ఛార్జి ఏఈగా కోటేశ్వరరావు



**మాచర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** మాచర్ల డివిజన్ విద్యుత్ శాఖ కమర్షియల్ ఏఈ కోటేశ్వరావు పట్టణ ఇన్‌ఛార్జి ఏఈగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్‌ఛార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో విద్యుత్తు సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావుకు విద్యుత్తు శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మాచర్లలో జిల్లా స్థాయి అర్చక సేవా సంఘం సమావేశం

**మాచర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా అర్చక సేవా సంఘం సమావేశం మాచర్లలోని కోదండ రామాలయంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా



మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి అర్చక సేవా సంఘం సమావేశం మాచర్ల నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. అర్చకులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. అర్చక సేవా సంఘానికి పలు సూచనలు చేశారు.

# జాబ్‌మేళాలో 68 మందికి ఉద్యోగాలు



**మాచర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జేకేసీ ఆధ్వర్యంలో మాచర్ల ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ మేళాలో యాక్సిస్‌బ్యాంకు, రిలయన్స్, జయలక్ష్మి ఆటోమోటివ్స్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు జరిపారు. ఈ మేళాకు ఇంటర్, డిప్లమా, డిగ్రీ, ఆపైన అర్హత కలిగిన అభ్యర్థులు హాజరయ్యారు. మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ, నరసరావుపేట, సత్తెనపల్లి, చిలకలూరిపేట, గుంటూరుతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉద్యోగాల నియామకాలకు ఈ మేళా నిర్వహించారు. ఆయా కంపెనీల్లో మొత్తం 70 ఉద్యోగాలకుగాను 91 మంది హాజరుకాగా, 68 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా॥ లక్ష్మీకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ శామ్యూల్ కుమార్, ఏపీసీడీసీ కన్వీనర్ కిరణ్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు రద్దు చేయాలి : ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్

**మాచర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ శిక్షణా తరగతులను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ పల్నాడు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమ్ము కిషోర్, మాచర్ల మండల శాఖ అధ్యక్షులు కుంభా పోతురాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం మాచర్ల పట్టణంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆరు రోజులపాటు నిర్వహించే 1, 2 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు సుదూర ప్రాంతాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం సమంజసం కాదన్నారు. అనారోగ్యంతో ఉన్న వారికి, చిన్నపిల్లల తల్లులకు, వృద్ధతల్లిదండ్రులు కలిగిన ఉపాధ్యాయులకు కష్టసాధ్యమని ప్రభుత్వం స్పందించి వెంటనే శిక్షణా తరగతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుధాకర్, మధుబాబు, అనిల్, కోటేశ్వరరావు, ప్రసాద్, హుస్సేన్, సునీల్ పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

## -మండల ప్రత్యేకాధికారి సిద్ధలింగమూర్తి

**కారంపూడి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండొద్దని మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. కారంపూడి సచివాలయం-2, ఇందిరానగర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. కార్యాలయానికి సిబ్బంది అందుబాటులో ఉండాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యసేవలు అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి విజయనాయక్‌తో సమావేశం నిర్వహించి వైద్యశాలకు ప్రభుత్వం అందిస్తున్న మందులు సక్రమంగా అందుతు న్నాయా అని ప్రశ్నించారు. వైద్యశాలకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, ఏపీఓ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్, వైద్య అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి

## -సిపిఎమ్ నాయకులు డిమాండ్

**తెనాలి, అక్టోబరు 18 (ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీలు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం పార్టీ తెనాలి ఏరియా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెనాలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చెంచుపేటలోని విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆందోళన చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవికి పార్టీ నాయకులు విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచనను విరమించుకోవాలంటూ వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచబోమని విద్యుత్ వినియోగదారులకు హామీ ఇచ్చిన కూటమి నేతలు అధికారంలోకి రాగానే హామీని తుంగలో తొక్కేలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. షుమారు ఎనిమిది వందల కోట్ల రూపాయలను విద్యుత్ వినియోగదారుల నుండి చార్జీల రూపంలో వసూలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేయటం సరికాదన్నారు. సీనియర్ రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే, కూటమి ప్రభుత్వం చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్ల వ్యవస్థ కారణంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, ఎం.సాంబశివరావు, జి.వెంకటసుబ్బయ్య, కె.గోపి, ఎం.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




# దోమల నియంత్రణా చర్యలను కొనసాగిద్దాం

## -అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి

**తెనాలి, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :** దోమల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కీలకమని, దోమలను లార్వా దశలోనే తుదముట్టించేందుకు అధికారుల సూచనలు పాటించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జిల్లా మలేరియాధికారి వారి సంయుక్త పర్యవేక్షణలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని బాలాజీరావుపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి దోమల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. ప్రజలందరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా ఇంటిలోను, ఇంటి బయట, నీటి నిల్వలు, దోమల ఉత్పత్తికి మూల కేంద్రాలుగా మారుతాయని, ప్రజలు నీటి నిల్వలను తొలగించుకొనుట ద్వారా దోమల ఉత్పత్తిని ఆపివేయవచ్చునని తెలిపారు. స్థానిక వార్డు హెల్త్ సెక్రటరీ ఆశా కార్యకర్త మరియు మలేరియా సిబ్బందితో ఇంటింటికి సర్వే నిర్వహించి ఇంటి లోపల ఇంటి బయట దోమల పెరుగుదలకు కారణమైన మూలాలను గుర్తించి తొలగించారు. వ్యాధులపై అవగాహన కలిగించే కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని వారానికి ఒకటి లేదా రెండు సార్లు నీటి నిల్వలను మార్చుకోవాలన్నారు. నీటి నిలువలపై మూతలు పెట్టాలని, సాయంత్రం సమయంలో తలుపులు కిటికీలు మూసి ఉంచుట ద్వారా దోమలను ఇంటిలోనికి రాకుండా నియంత్రించవచ్చునన్నారు. ప్రజలు దోమతెరలు వాడుకొనుట ద్వారా దోమకాటుకు గురి కాకుండా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, షేక్ నవీద్, వార్డు హెల్త్ సెక్రటరీ పి.శ్యామల, ఆశా కార్యకర్త రమిజాన్, మరియు సచివాలయ సిబ్బంది కె.అభిరామ్, యం.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యం

## -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, అక్టోబర్18,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణీ లక్ష్యమని జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శుక్రవారం జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ కార్యదర్శి, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ ప్రోగ్రామ్స్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావుతో కలసి పలువురు బాధితుల నుంచి బాలాజీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గతంలో జనసేన పార్టీ తరుపున జనవాణికార్యక్రమం నిర్వహించిన పవన్‌కళ్యాణ్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యల పరిష్కారానికి అడుగులు వేశారని, బాధితులకు భరోసా కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో జనసేన నాయకులను భాగస్వామ్యులను చేస్తున్నారని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో కష్టాలలో ఉన్నవారి సమస్యలు తీర్చకపోగా వారిపై కేసులు పెట్టి వేదించిందని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. జనవాణి కార్యక్రమం ప్రజలకు అత్యంత చేరువగా కొనసాగుతుందని అన్నారు. బాదితులకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందని, ప్రజాస్వామ్యంలో ప్రజలు బాగుపడాలంటే రాజకీయ జవాబుదారీ తనం ముఖ్యమని బాలాజీ పేర్కొన్నారు.



# పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపట్ల హర్షం

## -ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కె కోటేశ్వరరావు



**చిలకలూరిపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల చేయడం పట్ల శుక్రవారం పట్టణంలోని ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరం కూడా పాఠశాల నిర్వహణకు నిధులు విడుదల చేయలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రూ100 కోట్లు విడుదల చేయడం వల్ల కనీస అవసరాలు తీరుతాయని కోటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేసి బదిలీలు, పదోన్నతులపై చర్యలు చేపట్టడం వలన ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని తెలిపారు. పిఆర్‌సి కమిటి ఛైర్మన్ రాజీనామా చేసిన నేపథ్యంలో కొత్త ఛైర్మన్‌ను నియమించాలని కోరారు. గత ప్రభుత్వ హయంలో పెండింగ్‌లో ఉన్న గత పిఆర్‌సి బకాయిలు, డిఎ బకాయిల చెల్లింపునకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర డైరీకమిటి కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, పల్నాడుజిల్లా కార్యదర్శి వి అక్కయ్య, సంఘ నాయకులు చావలి మల్లేశ్వరరావు, మేకల కోటేశ్వరరావు, వి జయప్రకాష్, అంకమ్మరావు, సాగర్‌బాబు, ఎడుకొండలు, చినవెంకటస్వామి, సోమ్లానాయక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు



**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, వాటిని నివారించేందుకు ముందస్తు చర్యలను తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం పట్ల గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. దీని వలన డ్రైన్లలో సిల్ట్ పెద్ద ఎత్తున పేరుకుపోయిందన్నారు. దోమలు ఎక్కడికక్కడ పెరిగి అంటువ్యాధులు వ్యాప్తిచెందుతున్నాయని తెలిపారు. సీజనల్ వ్యాధులను అరికట్టడంతో పాటు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం అన్ని వార్డుల్లో జరుగుతుందన్నారు. ప్రజలు శానిటేషన్ పనులకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

## ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. వివరాలను కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలను బెంగుళూరు, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. వ్రాతపరీక్ష, బృంద చర్చ, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలకు 12 మంది ఎంపిక చేశారన్నారు. వారికి వార్షిక వేతనం రూ.4 లక్షల వరకు ఉంటుందని డైరెక్టర్ దరువూరి శ్రావ్య వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె.రవిశంకర్, అధ్యాపకులు రాధిక, సితార, నవీన్ పాల్గొన్నారు.



## బంగారు వర్తకులకు ప్రభుత్వాలు సహకరించాలి

### - రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్

**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** బంగారు వర్తకులతో పాటు ఆ రంగంలో ఉన్న వారు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమవంతు సహకారం అందించాలని శుక్రవారం రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేసి బంగారు వర్తకానికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను రెండు రోజుల పాటు ఏర్పాటు చేశామని తెలిపారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర 15 రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో వర్తకులు ఎగ్జిబిషన్‌కు హాజరయ్యారన్నారు. బంగారు ఆభరణాలతో పాటు డైమండ్స్ విక్రయాలు హోల్‌సేల్, రిటైల్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు అసోసియేషన్ తెలియజేసిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు



**నరసరావుపేట టౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో వ్యవసాయ అధికారులు పి.మస్తానమ్మ, వి.నరేంద్రబాబులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలను, ఇన్‌వాయిస్ కాపీలను పరిశీలించారు. రైతు సోదరులకు సంబంధించి ఎరువుల లభ్యత, ఎంఆర్‌పి ధరల గురించి విచారించారు. నరసరావుపేట మండలంలో ఎరువుల షాపుల నందు, రైతు సేవా కేంద్రాలలో, పిఏసిఎస్‌ల నందు, జిడిసిఎంఎస్ ల నందు ఎరువులను రైతుల కొరకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎవరైనా అనధికారికంగా ఎరువులను నిల్వ ఉంచినా, అధిక ఎంఆర్‌పి ధరలకు విక్రయించినా చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని ఏడిఏ మస్తానమ్మ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## శ్రీకేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నరసరావుపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రముఖ వైద్యశాల శ్రీకేర్ హాస్పటల్ శుక్రవారం మీడియా సంస్థల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీకాంత్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులను అందజేసినట్లు తెలియజేశారు. తమ వైద్యశాల ఆధ్వర్యంలో జనరల్, క్రిటికల్ కేర్, షుగర్, థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలియజేశారు. జనరల్ మెడిసిన్ విభాగంతో పాటు శ్రీకేర్ హాస్పటల్‌లో నవజాత శిశు విభాగం, గైనకాలజీ విభాగం, చిన్నారులు, క్రిటికల్ కేర్‌లకు సంబంధించి ప్రత్యేక విభాగాలు పని చేస్తున్నాయన్నారు. అదే విధంగా సాధారణ శస్త్ర చికిత్సలు, మధుమేహ వ్యాధులు, కాలయ సమస్యలు, మెదడు, నరముల వ్యాధులు, మూత్రపిండాలు, మూత్రాశయ వ్యాధుల విభాగంలోనూ, అన్ని రకాల విష జ్వరాలు, తేలు, పాముకాటు వంటి పాయిజన్ కేసులకు సంబంధించి సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు జరుగుతాయన్నారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్‌లకు సంబంధించి క్యాష్‌లెస్ సేవలు అందుబాటులో ఉన్నాయని, పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజలు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గడ్డం శ్రీకాంత్‌రెడ్డి ఈ సందర్భంగా వైద్య శిబిరంలో తెలియజేశారు.

## సిసి కెమేరాల ఏర్పాటుకు పలు కూడలి ప్రదేశాల పరిశీలన



**పెదకూరపాడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** పెదకూరపాడులో సి.సి.కెమేరాల ఏర్పాటుకు సంబంధించి శుక్రవారం జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.వరప్రసాద్, క్రోసూరు సి.ఐ. పి.సురేష్, అత్తోట మురళీ, ముకుందా రాయుడు, ట్రస్ట్ ప్రతినిధులు ఎస్.లక్ష్మీ నారాయణ, శంకర్‌లు పరిశీలించారు. ప్రధానంగా కచేరి సెంటర్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, ఆంజనేయ స్వామి గుడి, సాయిబాబా దేవాలయం, పంచాయితీ కార్యాలయం తదితర ప్రాంతాలలో 50 సి.సి.కెమేరాల ఏర్పాటుకు పరిశీలన జరిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## శునకాల సంతాన నియంత్రణపై చర్యలేవి

### -ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని

**చిలకలూరిపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:** వీధి కుక్కలతో పట్టణంలో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొని ఉన్నదని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని అన్నారు. పట్టణంలోని వివిధ కాలనీలు, ప్రయాణ ప్రాంగణాలు, గ్రామీణ ప్రాంతాలలో కూడా వీధి కుక్కలు గుంపులుగా తిష్టవేస్తూ అటుగా వెళ్లే వారిపై దాడులకు పాల్పడుతున్నాయని, వీటిని నియంత్రించటానికి పురపాలక, గ్రామీణశాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టటంలేదని ఆరోపించారు. వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయని, ఏ ప్రాంతానికి వెళ్లినా గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయని వెల్లడించారు. కొన్ని వీదులలో అయితే ఇళ్లలోనుంచి అడుగుతీసి బైటపెట్టాలంటే చిన్నపిల్లలనుంచి పెద్దలవరకు వణికిపోతున్నారన్నారు. ఒంటరిగా వచ్చేవారిని, వాహనదారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వీధికుక్కలు పరుగులు పెట్టిస్తున్నాయని పేర్కొన్నారు. ఇవి ప్రజలపై, చిన్నారులపై దాడులకు పాల్పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఏన్నో పర్యాయాలు ప్రజలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తిని చేసినా ఫలితం శూన్యమని అన్నారు. శునకాల సంతాన నియంత్రణపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోకుంటే కుక్కల నియంత్రణ కోసం ప్రజలతో కలసి పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## జిల్లా పంచాయితీరాజ్ అధికారి విజయభాస్కరరెడ్డి పై ముఖ్యమంత్రికి పిర్యాదు



**చిలకలూరిపేట, అక్టోబర్18, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా పంచాయితీరాజ్‌శాఖ జిల్లా పంచాయితీ అధికారిగా పని చేస్తున్న విజయభాస్కర్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడుతున్నాడని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం శుక్రవారం ఎపి సెక్రటరియేట్‌లో నేరుగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయభాస్కర్ రెడ్డిని గత వైసిపి హయంలో జిల్లా పంచాయితీరాజ్ అధికారిగా నియమించారని, అప్పటినుంచి ఈ అధికారిపై అనేక పిర్యాదులు ఉన్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. పంచాయితీలను తనిఖీపేరిట పలుమార్లు అధికారులను వేదింపులకు గురిచేశారన్నారు. సాధారణ ఎన్నికలలో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఫోటోలను తప్పనిసరిగా పెట్టాలని జీఓ జారీచేసిందని అయినప్పటికి ఆయన కార్యాలయంలో ఫోటోలు పెట్టకపోవడం పట్ల పలు వివాదాలకు, పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇప్పటికైన విజయభాస్కరరెడ్డిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రాబుకు, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు, పంచాయితి రాజ్ కమీషనర్‌కు పిర్యాదు చేసినట్లు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు.

## నేడు రోటరీ గవర్నర్ పర్యటన

పొన్నూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త: రోటరీ క్లబ్‌ల ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందిని ఆదుకొంటున్న ఘనత క్లబ్‌లకే దక్కుతుందని రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జ్యోతుల రవి రాకేష్‌దేవ్ అన్నారు. అందులో భాగంగా శనివారం రోటరీ గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి పర్యటన సందర్భంగా పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సేవ కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటడం, పలు సేవా కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించడంతోపాటు క్లబ్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి గవర్నర్ సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించడం జరుగుతుందన్నారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు రోటరీక్లబ్, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొనాలని రవి రాకేష్‌దేవ్ కోరారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ



**కర్లపాలెం, అక్టోబర్18, ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా నిరుపేద మహిళకు 10కేజిల బియ్యం పంపిణీ చేశామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. శుక్రవారం కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెం రాజీవ్ నగర్‌లోని నిరుపేద మహిళకు 10కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష, షేక్ సుభానీ, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో సిబ్బందికి శిక్షణ



**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లో వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. శుక్రవారం సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పెదకూరపాడు, ముప్పాళ్ళ, సత్తెనపల్లి మండలాలకు చెందిన సహాయకులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ శివకుమారి, ఏవో ప్రవీణ్, సత్తెనపల్లి ఏవో ఎస్.శ్రీధర్‌రెడ్డి, పెదకూరపాడు ఏఓ శాంతి, ముప్పాళ్ళ ఏవో అరుణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చీడపీడలకు సంబంధించిన ఫోటోలు ఎలా అప్‌లోడ్ చేయాలో తెలియజేశారు.

## న్యాయవాదులు ఓట్లు నమోదు చేసుకోవాలి



**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** న్యాయవాదులు తమ ఓట్లు నమోదు చేసుకోవాలని, ఈ నెల 25 లోపు ఆన్‌లైన్‌లో వివరాలు తెలియజేయాలని టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఎం.వెంకట చలపతిరావు శుక్రవారం కోరారు. గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని, న్యాయవాదులతో పాటు అర్హులైన గుమస్తాలు ఓట్లు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో నమోదైన ఓట్లు రద్దైనట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఓటరు గుర్తింపు కార్డు, డిగ్రీ ప్రొవిజనల్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో వివరాలు ఇవ్వాలని ఎం. వెంకట చలపతిరావు తెలియజేశారు.

## నందిగామ పంచాయితీలో పల్లె పండుగ



**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** నందిగామ పంచాయితీలో పల్లె పండుగను శుక్రవారం నిర్వహించారు. సి.సి.డ్రైన్స్‌ను రూ.11.30 లక్షలతో నిర్మిస్తున్నట్లు టిడిపి నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, ఆళ్ళ సాంబయ్య, కోమటినేని శ్రీనివాస్‌లు తెలియజేశారు. అదే విధంగా డిడిపాలెంలో రెండు సి.సి.డ్రైన్లు రూ.9 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు శంఖుస్థాపన చేసి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర్ణ, ఎం.రామచంద్రరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరెడ్డి, ఆర్.రామ్‌సింగ్, ఏపివో నారాయణ, ఈవోపిఆర్‌డి శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**బాపట్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** పుట్టుకతోనే ఒక కంటి చూపుతో ఉన్న బాలికకు ఆర్థిక సహాయం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజషన్ సభ్యులు అందజేశారు. బాపట్ల మండలం పాండురంగాపురం కు చెందిన 2వ తరగతి చదువుతునన్న వెంకట మౌనిత ఒక కంటి చూపుతో ఇబ్బందిపడుతుండటంతో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి వెళ్ళగా మధురై తీసుకెళ్ళితే మెరుగైన వైద్యంతో గాజు గ్లాస్‌తో కంటిని పెడతారు అని తెలిపారు. పేదరికంలో ఉన్న మౌనిత కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవటంతో మా ఆర్గనైజేషన్ దృష్టికి సభ్యులు చెల్లి అశోక్ తెలియచేయగా సభ్యులు సహాయ సహకారాలతో మౌనిత కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షులు బండ్రెడినడ గోపి మాట్లాడుతూ మరి కొంత మంది స్వచ్ఛంధ సంస్థలు వారు ముందుకు వచ్చి వెంకట మౌనితకి గాజు కంటి ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, బండి శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, చెల్లి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో మంచినీటి సరఫరాకు అంతరాయం

**బాపట్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదిన బాపట్ల పట్టనంలో నీటి సరఫరా నిలిపివేస్తున్నామని బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాద్ రెడ్డి అన్నారు. బాపట్ల పట్టణంలో మంచినీటి సరఫరా అయ్యే పైపులైన్లు లీకులు ఏర్పడడంతో మరమ్మతుల కొరకు మంచి నీరు సరఫరా చేయలేకపోతున్నామని ప్రజలు గమనించి పురపాలక సంఘ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తామని మున్సిపల్ కమీషనర్ ప్రజలకు తెలియజేశారు

## కోటమ్మ సత్రం వద్ద మద్యం దుకాణం వద్దంటూ నిరసన

**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** కోటమ్మ సత్రం వద్ద మద్యం దుకాణం వద్దంటూ మహిళలు నిరసనకు దిగారు. శుక్రవారం స్థానిక 25వ వార్డు పరిధిలోని కోటమ్మ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నారన్న సమాచారంతో స్థానిక ప్రజలు, మహిళలు ఆందోళనకు దిగారు. నివాస గృహాల మధ్య మద్యం దుకాణం పెట్టేందుకు ఊరుకోబోమని పోలీసులకు వారు స్పష్టం చేశారు. మందుబాబుల ఆగడాలను తట్టుకోలేమని, మరో చోటకు దుకాణాన్ని తరలించాలని మహిళలు మాధవి, రమాదేవి, అంబిక, ప్రియ, బిందు, అనూష, సుజాత, వరలక్ష్మి, ఉష, వాణి మల్లేశ్వరిలు కోరారు.

## పల్లె పండుగతో ప్రతి గ్రామం అభివృద్ధి

**కారంపూడి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** పల్లె పండుగతో ప్రతిగ్రామం అభివృద్ధి చెందేవిధంగా పనులు గుర్తిస్తున్నట్లు ఏపీఓ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం పల్లెపండుగ వారోత్సవాలు మండలంలోని ఒప్పిచర్ల, మిరియాల గ్రామాల్లో జరిగాయి. గుర్తించిన పనులకు భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకంతో



ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల చినరత్తయ్య, తాతింరెడ్డి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంప్ సేవలు ముదావహం: సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్



**తెనాలి, అక్టోబరు 18 (ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం వైద్య సేవలు నిర్వహించిన వైద్య బృందం అభినంద నీయులని గ్రామ సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నంది వెలుగు గ్రామంలో శుక్రవారం ఆదిత్య మల్టీస్పెషాల్టీ హాస్పటల్ గుంటూరు వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వందలాది మందికి ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ పాకనాటి స్రవంత్ మాట్లాడుతూ మోకాళ్ళ మార్పిడి, ఆపరేషన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయడం జరుగుతుందని అన్నారు. వైద్యశాల సిబ్బంది, గ్రామ నాయకులు సహకరించారు.

## మధ్యాహ్న భోజనం పథకం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలి : ఎంఈవో సాల్మన్‌రాజు



**కొల్లిపర, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :** మధ్యాహ్న భోజనం పథకంపై ప్రధానోపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో స్మాలన్‌రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాయపాలెం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టిని, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు వంట వండే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆ జాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. ప్రతి పాఠశాలలోను ఉపాధ్యాయులు పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధిచేయటమే తెదెపా ప్రభుత్వ ధ్యేయం

**చెరుకుపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త :** గ్రామాలను అభివృద్ధి చేయటం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని నడింపల్లి గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ గోగినేని వసుథ అన్నారు. శుక్రవారం



మండలంలోని ఆరేపల్లిలో పలు సిసి రోడ్ల నిర్మాణానికి పల్లె పండుగలో భాగంగా శంఖుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇఓపిఆర్‌డి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని దీని ప్రధానధ్యేయం పల్లె పండుగ కార్యక్రమమని ఇఓపిఆర్‌డి శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవటం, త్వరితగతిన రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మల్లాది రామకృష్ణ, మొహమాటం రాధాకృష్ణమూర్తి, గోగినేని సుబ్బారావు, పులి వెంకటేశ్వర్లు, గోగినేని రామాంజనేయులు, ఉప్పాల సాంబశివ రావు, పంచాయితీ అధికారులు, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

**నడింపల్లిలో :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నడింపల్లిలో కూటమి నాయకులు పలు సిసి రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపనచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌కె మూర్తి, మల్లాది రామకృష్ణ, ఉప్పాల సాంబశివరావు, ఇఓపిఆర్‌డి శ్రీనివాస్, కార్యదర్శి మల్లేశ్వరి, తెదెపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## టపాసుల అమ్మకందార్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు



**చెరుకుపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దీపావళి టపాసులు అమ్మే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని డిఎస్‌పి ఎం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఆరుంబాక చెరుకుపల్లి గ్రామాలలో లలితాంబిక ఫైర్‌వర్క్స్, రవితేజ ఫైర్‌వర్క్స్ టపాసుల గోదాములను ఆయన సిబ్బందితో వచ్చి తనిఖీ చేశారు. రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని అనధికారిక టపాసులను విక్రయించరాదని ఆయన నిర్వాహకులకు సూచించారు. అనంతరం గుళ్ళపల్లి గ్రామంలో జడ్‌పిహెచ్‌ఎస్ గ్రౌండ్‌ను పరిశీలించారు. దీపావళి టపాసులు అమ్మే తాత్కాలిక చిరువ్యాపారులు వారి యొక్క స్టాల్స్‌ను పాఠశాలలోని గ్రౌండ్‌లో విక్రయించేవిధంగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఎస్ఐ ఎ అనిల్‌కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నిర్వాహకులు పాల్గొన్నారు.

## అష్టావధాన కార్యక్రమాన్ని విజవయంతం చేయండి

### -బ్రాహ్మణ మహాసభ సభ్యులు పిలుపు



**పొన్నూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6.30గంటలకు బ్రాహ్మణ బజారులోని శంకరమఠంలో జరిగే అష్టావధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షులు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(ఆడిటర్ ప్రసాద్) పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శంకరమఠంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అద్దంకి పట్టణానికి చెందిన అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యంచే ఈ కార్యక్రమం జరుగుతుందన్నా రు. సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, కవులు, పండితులు, తెలుగు భాషాభిమానులు, స్వర్ణపురి పట్టణ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అవధానమనేది ఒక్క తెలుగు భాషకు మాత్రమే సొంతమన్నారు. అష్టావధాన కార్యక్రమ సంచాలకులుగా దీవి శ్రీనివాసాచార్యులు, ఇందులో ఎనిమిది మంది పృచ్ఛకులుంటారని చెప్పారు. నిషిద్ధాక్షరి-పరాశరం శ్రీనివాసాచార్యులు, సమస్య-సిహెచ్ భాస్కరరావు. దత్తపది-పొన్నూరు రమేష్‌బాబు, వర్ణన-పరాశరం శేష కుమారి, ఆశువు-అగ్నిహోత్రం శ్రీనివాస మారుతి, వ్యస్తాక్షరి- చావలి వేంకట నరసింహమూర్తి, యాంత్రిక గణితం-నాదెళ్ళ భార్గవ్, అప్రస్తుత ప్రసంగం-నారాయం రాంబాబు వ్యవహరిస్తారని చెప్పారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**పొన్నూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసేందుకు పొన్నూరు ఆర్టీసి డిపోలో ఈ నెల 19వ తేదీ డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ అజితకుమారి తెలిపారు. శనివారం ఉదయం 10గంటల నుంచి 11గంటల మధ్య పొన్నూరు, పరిసర ప్రాంతాల ప్రజలు సమస్యలను, సలహాలను తెలియజేయవచ్చున్నారు. సలహాలు, సమస్యలు తెలియజేసేందుకు సెల్ నెం:9959225267కు తెలపాలన్నారు.

19-10Pg5.qxd:19-10Pg5.qxd 01/01/01 8:43 AM Page 1



# బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

## ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు

**టెల్ అవీవ్, అక్టోబరు 18:** హమాస్ కొత్తచీఫ్ యాహ్యాసిన్వర్ హతం అయిన సమాచారం తెలిసిన వెంటనే ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బందీలుగా ఉన్నతమ పౌరులను విడిచిపెడితే యుద్ధం నేటితోనే ముగుస్తుందని వ్యాఖ్యలుచేసారు. గాజాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన బెంజిమన్ హమాస్ తమ పౌరులను బందీలుగా ఉంచిన ఇజ్రాయెల్ వాసులను విడిచిపెడితే రేపటినుంచే యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. యాహ్యా సిన్వర చనిపోయాడు. రఫాలో మా సాహస సైనికులు ఆతడిని మట్టుబెట్టారు. అయితే గాజా యుద్ధానికి ఇదేమీ ముగింపు కాదు. ముగింపునకు ఒక శుభసూచకం మాత్రమేనని నెతన్యాహు అన్నారు. గాజా ప్రజలకు తాను ఒక్కటే చెపుతున్నానని, హమాస్ తన ఆయుధాలు వీడి, తమ బందీలో ఉన్న మా దేశపౌరులను విడిచిపెడితే యుద్ధం పరిసమాప్తం అవుతుందని అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన తమ శిక్షణలో ఉన్న సైనికులు సిన్వర్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారని అన్నారు. గాజాలో ప్రస్తుతం తమదేశానికి చెందిన 101 మందిని బందీలుగా పట్టుకుందని, వీరిలో 23మంది వివిధ దేశాలకు చెందినవారు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. గాజాలో ఉన్న మాప్రాంత బందీలు 23 దేశాలకు చెందినవారని, ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్నవారని, అయితే ఇతర దేశాలకు చెందినవారన్నారు. వారందరికి విముక్తికల్పించాల్సి న బాధ్యత తమపై ఉందని చెపుతూ ఇజ్రాయెల్ ఇపుడు వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తుందని తెలిపారు. ఇజ్రాయెల్‌ను బందీలుగా ఉంచుకున్నవారు మాటవినకపోతే బందీలకు న్యాయంజరుగుతుందని, ఇటు ఉగ్రవాదులకు కూడా సరైన జవాబు లభిస్తుందన్నారు. మా దేశస్తులకు ఎవరు హాని కలిగించినా ఇజ్రాయెల్ వారిని



వెంటాడి వేటాడుతుందని హెచ్చరించారు. ఈదేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సి న అంశం ఏమిటంటే ఇపుడు మీ కళ్లముందే ఇరాన్ పెంచిపోషించిన ఉగ్రవాదం నేలకొరుగుతున్నదని ఆయన స్పష్టం చేసారు. నస్రల్లా వెళ్లిపోయాడని, ఆతడి డిప్యూటి మెహసేన్ కూడా వెళ్లాడని, హనియే కూడా అదే పరిస్థితని, డైయిఫ్‌కు అదే గతి పట్టిందని, ఇపుడు సిన్వర్ కూడా వెళ్లిపోయాడని గుర్తుచేసారు. ఇరాన్ ప్రాంతంలో తమ సొంత ప్రజలపైనే ఆదేశం ఉగ్రవాదం బనాయిస్తోందని, ఇరాక్, సిరియా, లెబనాన్, యెమెన్ దేశాల్లో కూడాఉగ్రవాదం చివరికి వస్తుందని తెలిపారు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన హమాస్ గాజా స్ట్రిప్‌వైపునుంచి దూసుకువచ్చి సుమారు 2500 మంది ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోసారు.

1200 మందిని హతమార్చి 250 మంది 30 దేశాలకు చెందినవారిని బం దీలుగా పట్టుకున్నారు. అయితే తదనంతరం చేపట్టిన ఇజ్రాయెల్ మారణకాండలో దాదాపు 40వేలమందికి పైగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ పౌరు లు మరణించారు. లక్షలాది మందిపౌరులు ఇతర దేశాలకు పరారయ్యారు. ఐక్యరాజ్యసమితి ఇతర పెద్దదేశాలు కాల్పులు విరమణ పాటించాలని చేసిన విజ్ఞప్తులను కూడాఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు.



## యాహ్యా సిన్వర్ సోదరుడి కోసం ఇజ్రాయెల్ వేట

**జెరూసలేం, అక్టోబరు 18:** పశ్చిమాసియా నిప్పుల కొలిమిలా మారింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఐడిఎఫ్ మట్టుపెట్టడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) దృష్టి అతడి సోదరుడిపై పడింది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ సైనిక కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము జరుపుతోన్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడ ఇదే విధంగా స్పందించింది. తమ ప్రతిఘటన బలోపేతం అవుతుందని ఐక్యరాజ్య సమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని, అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొంది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగుస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా తమ పౌరులను వదలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమారుస్తామని హెచ్చరించారు. 'బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది' అని వెల్లడించారు.



## కూటమిలో మళ్లీ అగ్గి రాజేసిన సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 18:** మహారాష్ట్రకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల్లో సందడి పెరిగింది. అటు అధికారంలోని మహాయుతి, ప్రతిపక్షంలోని మహావికాస్ అగాది (ఎంవిఎ) కూటముల్లో నాయకులు ఎవరికి వారు సీట్లకోసం తమతమ పైరవీలు ప్రారంభించారు. ఈసందర్భంగా శివసేన థాకరే ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. కూటమిలో ముఖ్య నాయకులు అయిన శరద్‌పవార్‌తో భేటీ అనంతరం మాట్లాడుతూ తామేమీ సీట్ల పంపకాలపై చర్చలు జరపలేదని, కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్‌తో సీట్లపంపకాలకు సంబంధించి ఎలాంటి చర్చలు కూడా జరపలేదని స్పష్టంచేసారు. అయితే మూడు పార్టీల అధినేతల భేటీలో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు సంబంధించి 260 స్థానాల్లో ఏకాభిప్రాయం కుదిరిందని థాకరే చెప్పారు. అయితే థాకరే వర్గం శివసేన నాయకుడు ఎంపిసంజయ్‌రౌత్ మాట్లాడుతూ మిత్రపక్షాలు కేవం 200 సీట్లవరకే అంగీకరించాయని చెపుతూ కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌పై చురకలు వేసారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని ఛలోక్తులు విసిరారు. సంజయ్‌రౌత్ వ్యాఖ్యలతో ఇపుడు కూటమిలో మళ్లీ అగ్గిరాజేసినట్లయింది. ఇప్పటికే శివసేన పార్టీ పత్రిక సామ్నాలో తనదైనశైలి సంపాదకీయాలు, వ్యాసాలతో రాజకీయ పక్షాలను చీల్చి చెండాడటం రౌత్‌కు అలవాటే. ఇపుడు సీట్ల సర్దుబాటుపరంగా జరిగిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధినేతలు చెపుతుంటూ సంజయ్‌రౌత్ వ్యాఖ్యలు విభిన్నంగా ఉండటంతో ఎంవిఎ కూటమి నేతలమధ్య మళ్లీ అగ్గిరాజేసినట్లయింది.

## మహారాష్ట్ర ఎన్నికల వేళ చిక్కుల్లో సిఎం కుమారుడు

**ముంబయి, అక్టోబరు 18:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్రలో రాజకీయాలు వాడివేడిగా మారాయి. ఈ తరుణంలో సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేదాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ షిండే మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్త విమర్శలకు దారితీసింది. సామాన్యులు గంటలకొద్దీ క్యూలో నిలబడి వేచి చూస్తుంటే నిషేధం ఉన్నా విఐపిలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జల్లా కలెక్టర్, ఆలయ కమిటీ చైర్మన్ నీరజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హర్యానాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ షిండే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి



అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు, బిజెపి, శివసేన, ఎన్సీపి, శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్ని పరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముడా కార్యాలయంలో ఇడి సోదాలు

### సిఎం బావమరిది ఇల్లు కూడా సోదా

**మైసూరు, అక్టోబరు 18:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న కర్ణాటకసీఎం సిద్ధరామయ్యతోపాటు ఆ కేసులో సంబంధం ఉన్న మరికొందరిపై ఈడీ నజర్ పెరిగింది. తాజాగా ముడా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిలు మరికొందరు కుటుంబసభ్యులు ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ అధికారులు ముడా కమిషనర్ రఘునందన్‌ను కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక భూసేకరణ కార్యాలయంలో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ కొన్ని డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ఈడీ అధికారులు సిబ్బందికి కేంద్ర పారామిలిటరీ దళాలు



రక్షణగా వచ్చాయి. మైసూరులోని మరికొన్ని ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులుచేసినట్లు సమాచారం. సిద్ధరామయ్య సతీమణి బిఎన్ పార్వతి ముడా పరిధిలోని 14 ప్లాట్లను చేజిక్కించుకున్నారని, అందుకు బదులుగా 3.16 ఎకరాల భూమిని ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కేవలం మౌలికవసరుల ప్రాజెక్టులకోసం ఈ బదలాయింపులు చేసినట్లు సమాచారం. అయితే అవినీతి నిరోధక శాఖ అంచనాలప్రకారం ఈ మార్పిడి ఖరీదు మొత్తం 45 కోట్లుగా ఉన్నట్లు అంచనా. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఈకేసుకు సంబంధించి సిద్ధరామయ్యనుప్రాసిక్యూట్‌చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే అందుకు బదులుగా సిద్ధరామయ్య తన ప్రాసిక్యూషన్‌ను హైకోర్టులో సవాల్‌చేసారు. అయితే ఈ సవాల్‌కు ఆయన ఊరటరాలేదు. దిగువ కోర్టులో ఆయ నపై అభియోగాలను ఈడీ నమోదు చేసింది. సిద్ధరామయ్య సతీమణి 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేసినా ముడా అధికారులు మాత్రం ఇపుడు సర్దుబాట్లు చేయలేమని లేదా ఈ లావాదేవీని రద్దుచేయడం వీలుకాదని, ఆమెపై విచారణ జరుగుతున్నందున ఇక వీలుపడదని తేల్చిచెప్పారు. ఆమెతోపాటు భర్త సీఎం సిద్ధరామయ్య, ఆమె సోదరుడిపైనా ఈడీ అధికారులు కేసులు నమోదు చేసారు. బిజెపినుంచి సిద్ధూ రాజీమానా చేయాల్సిందేనన్న డిమాండ్లు పెరుగుతున్నప్పటికీ సీఎం వెనకడుగు వేయలేదు. తాను పోరాడటానికే సిద్ధమని, వెనకడుగు వేసేప్రశ్నేలేదని తేల్చి చెప్పారు. ఇపుడు తాజాగా సిద్ధరామయ్య బావమరిది ఇళ్లు, కార్యాలయాలను కూడా తనిఖీలు చేయడంతో ఈ కేసుకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రాణాలతో ఉండాలంటే రూ. 5 కోట్లు ఇవ్వు

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదరింపులు

**ముంబయి, అక్టోబరు 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్ధికీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్



మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలంరేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలా ఉండగా సల్మాన్‌ఖాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ గత వారం దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా ముగ్గురు దుండగులు సిద్ధిఖీపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

## వీడ్కోలు సభలో అవినీతి విమర్శలు

### మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా అదనపు మేజిస్ట్రేట్



**తిరువనంతపురం, అక్టోబరు 18:** అదనపు జిల్లా కలెక్టర్‌ను ఆత్మహత్యకు పురిగొలిపే విధంగా వ్యాఖ్యలుచేసినందుకుగాను సీపిఎం నాయకురాలిపై కేరళలోకేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమెను పార్టీనుంచి కూడా తొలగించారు. వామపక్ష పార్టీ అధికారంలో ఉన్న కేరళలో కన్నూర్ అదనపు జిల్లామేజిస్ట్రేట్ నవీన్ బాబు మరికొన్ని నెలల్లో పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సొంతజిల్లా పతనంతిట్టకు ఆయన బదలీ అయ్యారు. అక్టోబరు 14వ తేదీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పా టయింది. ఎలాంటి ఆహ్వానం లేకపోయినా కన్నూర్ జిల్లా పంచాయతీ అధ్యక్షురాలయిన పిపి దివ్య, ఎడిఎం నవీన్‌బాబు వీడ్కోలు కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా ఆయపై అవినీతి ఆరోపణలుచేసింది. చెంగలైలో పెట్రోలు బంక్‌కు అనుమతి ఇవ్వకుండా చాలా నెలలు ఆయన జాప్యం చేసినట్లు విమర్శించింది. ఈ ఆరోపణలపై నవీన్‌బాబు మనస్తాపం చెంది ఆయన క్వార్టర్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నవీన్‌బాబును ఆత్మహత్యకు పురిగొలిపారని దివ్యపై ఆరోపణలు వచ్చాయి. ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కేరళలోని ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపిలు డిమాండ్‌చేసాయి. ఈ నెల 17న దివ్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఈ క్రమంలోనే సిపిఎం చర్యలు చేపట్టింది. పార్టీ పదవి నుంచి దివ్యను తొలగించినట్లు గురువారం ప్రకటించింది.

కన్నూర్ ఝిల్లా పంచాయతీ అధ్యక్షురాలి బాధ్యతలను న్యాయవాది కెకె రత్నకుమారికి అప్పగించింది. ఎడిఎం నవీన్ మరణంపట్ల దివ్యకూడా సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సాను భూతిని తెలిపింది కేవలం మంచి ఉద్దేశ్యంతోనే అవినీతిపై వ్యాఖ్యలు చేసినట్లు తెలిపింది. పోలీస్ దర్యాప్తునకు సహకరిస్తానని, న్యాయపరమైన మార్గాల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని తెలిపింది, పోలీస్ దర్యాప్తు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సి న అవసరం వచ్చిందని అందుకే ఆ పదవికి రాజీనామా చేసినట్లు దివ్య వెల్లడించింది.

## ప్రముఖ బెంగాలీ నటుడు దేవరాజ్‌రాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రముఖ వృద్ధతరం నటుల్లో ఒకరయిన బెంగాలి నటుడు వార్తా చదువరి దేబ్‌రాజ్‌రాయ్ కన్నుమూసారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే అన్ని అవయవాలు చికిత్సకు అనుకూలించకపోవడంతో బహుళ అవయవాల వైఫల్యంతో చనిపోయినట్లు



ఆసుపత్రి ప్రకటించింది. ఆయన వయసు 69 యేళ్లు. రెండు నెలల క్రితమే దేవ్ రాజ్‌కు సెరిబ్రల్ అటాక్ వచ్చింది. అలాగే మూత్రపిండాల సంబంధిత సమస్యలతో కూడా బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన భార్య అనూరాధారాయ్ కూడా ప్రముఖ బెంగాలీ నటి ఆమె కూడా వార్తా చదువరి (న్యూస్‌రీడర్)గానే కొనసాగారు. 1970ప్రాంతంలో ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత సత్యజిత్ రాయ్ తీసిన ప్రతిద్వంది నుంచి ఆయన ప్రము ఖనటుడిగా మారిపో యారు. అలాగే ఆ మరు సటి ఏడాదే మృణాల్‌సేన్ తీసిన కలకత్తా 71లో కూడా నటించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ చిత్రపరిశ్రమ ఒకఅపురూప నటుడిని కోల్పోయిందని సంతాపం ప్రకటించారు.

## ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మెరుగైన భారత్ వృద్ధి రేటు

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా



**న్యూయార్క్, అక్టోబరు 18:** ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారతదేశ వృద్ధి రేటు పెరగటంలో దేశీయ మార్కెట్లు కీలకమైన పాత్ర పోషించాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో అజయ్ బంగా ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ ప్రజల జీవన నాణ్యత, స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఆ అంశాల గురించి భారత్ మరెన్నో ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సి న ఆవశ్యకత ఉందని, దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు తోడ్పాటునందిస్తుందన్నారు.

## బెంగళూరు పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**బెంగళూరు, అక్టోబరు 18:** బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యుకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తు న్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసు కున్న



డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ క్రిస్టల్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

## మూత్రంపోసి చపాతీలు చేస్తున్న వంటమనిషి

### యజమానుల ఫిర్యాదుతో అరెస్టు చేసిన పోలీసులు

**ఘజియాబాద్, అక్టోబరు 18:** ఇంట్లో వంట మనిషిగా చేరిన మహిళ తన ఇంటి యజమానులు తనను వేధిస్తున్నారన్న కక్షతో ప్రతినిత్యం తయారుచేసే చపాతిల పిండిలో తన మూత్రాన్ని కలిపి ముద్దచేసి ఆపై చపాతీలను చేసి ఇస్తున్నట్లు తేలింది. షాకింగ్ వివరాలు తెలుసుకున్న ఆ ఇంటిసభ్యులు మొత్తం ఇపుడు ఆసుపత్రి పాలయ్యారు. 32 ఏళ్ల రీనా స్థానిక రెసిడెన్షియల్ సొసైటీలోని ఒక వ్యాపారవేత్త ఇంట్లో ఎనిమిదేళ్లగా వంటమనిషిగా చేస్తోంది. అయితే ఇన్నేళ్ళుగా ఆమెచేస్తున్న ఈ అసహ్యకరమైన పనిని ఆ కుటుంబం గుర్తించలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నితిన్ గుప్తా బార్య రూపమ్ గుప్తాకు అనుమానం వచ్చింది. కుటుంబసభ్యులు అందరూ ఒకేలా కాలేయ సమస్యలతో బాధపడుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. వారి అనుమానం పనిమనిషిపై పడింది. దీంతో ఇంట్లో ఏంజరుగుతుందో తెలుసుకునేందుకు కిచెన్‌లో రహస్యంగా కెమేరాలనేర్పాటుచేసారు. ఆ తర్వాత ఫుటేజి పరిశీలించగా వారి కళ్లు బైర్లు కమ్మాయి. అందరూ ఆశ్చర్యపోయారు. రోటీలు



తయారుచేసేందుకు పిండిలో మూత్రం కలపడం చూపి షాకయ్యారు. దీనితో ఈ విడియోను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. తొలుత ఈ ఆరోపణలను నిందితురాలు రీనా ఖండించింది. విడియో చూపించాక నేరాన్ని అంగీకరించింది. అరెస్టుచేసిన తర్వాత ఆమెను ప్రశ్నించగా షాకింగ్ విషయాలను వెల్లడించింది. చిన్నచిన్న విషయాలకు కూడా తనను తిడుతున్నారని, ప్రతీకారం తీర్చుకోడానికే తానీపని చేసినట్లు ఆమె పోలీసులకు వెల్లడించడంతో ఇంటి యజమానులు మొత్తం ఇపుడు ఆసుపత్రిపాలయ్యారు. పదేపదే కాలేయ సమస్యలతో సతమతం అవుతున్నా తగ్గడంలేదు. దీనితో వైద్యులు కూడా ఇంట్లో సిసికెమేరాలు పెట్టాలని సూచించారు. చపాతీల పిండిని తీసుకుని ఆ తర్వాత వంటపాత్రల్లో మూత్రంపోసి ఆ కలుషిత ద్రావకంతోనే చపాతీలు తయారు చేస్తున్నట్లు తేలింది.

## జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు

**రాంచి, అక్టోబరు 18:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాలు సీట్లు సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అస్సాం సీఎం, జార్ఖండ్ ఇన్‌ఛార్జి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ ఎజెఎస్‌యు పదిస్థానాల్లోను, జెడియు రెండుస్థానాలు, ఎల్జెపీ ఒకస్థానంలో పోటీచేస్తాయని మిగిలిన 68 స్థానాల్లో బిజెపి పోటీచేస్తుందని వెల్లడించారు. చివరినిమిషంలో కొన్ని మార్పులు కూడా చేయవచ్చని, ఒకటిరెండు స్థానాలు మినహా ఎలాంటి మార్పులు లేకపోవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరితేదీనాటికి ఏదైనా మార్పులుంటే మళ్లీ ప్రకటిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి జార్ఖండ్ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ బిజెపి, అజ్‌సు, జెడియు, రామ్‌విలాస్ ఎల్జెపీలు ఎన్డీయే బ్యానర్‌కిందనే పోటీచేస్తాయని, ప్రచారం కూడా సమిష్టిగానే నిర్వహిస్తాయన్నారు. జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు మాజీ సీఎం బాబూలాల్ మరాండి, ఎజెఎస్‌యు చీఫ్ సుదేశ్‌మ హతోలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండుదశల్లో



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 13, 20 తేదీల్లో ఈఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు మాత్రం నవంబరు 23వ తేదీ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 25వ తేదీవరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. జనరల్ అభ్యర్థులకు పదివేలు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు ఐదువేల రూపాయలు వంతున ధరావత్తు నిర్ణయించారు. ప్రతి అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 2.60 కోట్లమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 11.84 లక్షలమంది కొత్త ఓటర్లు కూడా నమోదయ్యారు. వికలాంగులు 1.13 లక్షల మంది కాగా థర్డ్ జండర్ వ్యక్తులు సీనియర్లు 85 ఏళ్లకుపైబడినవారుకూడా ఉన్నారు. 2.23 కోట్లనుంచి ఈసారి ఓటర్లు గణనీయంగా పెరిగి 2.60 కోట్లకు చేరారు.

19-10Pg6exHMNWJQE.qxd:19-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:33 AM Page 1



# రైల్వే అడ్వాన్స్ రిజర్వేషన్ గడువు 60 రోజులకు కుదింపుపై ప్రయాణికుల భిన్నాభిప్రాయాలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** డిమాండ్‌కు సరిపడా వాలీలాని రైళ్లు, తగినన్ని రిజర్వేషన్ బోగీలులేక ఇప్పటికే నానా ఇబ్బందులు, అవస్థలతో ఎలాగోలా నెట్టుకొస్తున్న సామాన్య రైలు ప్రయాణికుల నెత్తిన మరో పిడుగు పడింది. భారతీయ రైల్వేలో ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల (నాలుగు మాసాలు) ముందు చేసుకునే అడ్వాన్స్ రిజర్వేషన్ విధానాన్ని నవంబర్ ఒకటి నుంచి అరవై రోజులకు కుదిస్తు ఆదేశాలు రైల్వే బోర్డు పాసింజర్ మార్కెటింగ్ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రస్తుతం అమలులో ఉన్న 120 రోజుల అడ్వాన్స్ రిజర్వేషన్ గడువు విధానాన్ని రైల్వే శాఖ ఏకంగా సగానికిసగం అరవై రోజుల (రెండు నెలలకు) కుదించడాన్ని ప్రయాణికుల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. వచ్చే నవంబర్ ఒకటి నుంచి ఈ నూతన విధానం అమలులోకి రానుంది. ఈ నెల 31 వరకు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికులకు ప్రస్తుతం అమలులో ఉన్న 120 రోజుల గడువు విధానం యథాతతంగా వర్తిస్తుందని ఆయన తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. రైల్వేలో అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ వివరాలను ఒసారి పరిశీలిస్తే.. 1981 ఏప్రిల్ నుంచి 1985 జనవరి వరకు 120 రోజుల ముందే రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉండేది. అనంతరం 1985 ఫిబ్రవరి నుంచి 1988 ఆగస్టు వరకు 90 రోజులు, 1988 సెప్టెంబర్ నుంచి 1993 ఆగస్టు వరకు 60 రోజులు, 1993 అక్టోబర్ నుంచి 1995 జూన్ వరకు 45 రోజులు, 1995 సెప్టెంబర్ నుంచి 1998 జనవరి వరకు కేవలం 30 రోజులు, 1998 ఫిబ్రవరి నుంచి 2007 ఫిబ్రవరి వరకు 60 రోజులు, 2007 మార్చి నుంచి జులై 14 వరకు 90 రోజులు, 2007 జులై 15 నుంచి 2008 జనవరి వరకు 60 రోజులు, 2008 ఫిబ్రవరి నుంచి 2012 మార్చి 09 వరకు 90 రోజులు, 2012 మార్చి 10 నుంచి 2013 ఏప్రిల్ 30 వరకు 120 రోజులు, 2013 మే నుంచి 2015 మార్చి వరకు 60 రోజులు, 2015 ఏప్రిల్ నుంచి 2024 అక్టోబర్ 31 వరకు 120 రోజుల ముందే ప్రయాణానికి తమ అడ్వాన్స్ రిజర్వేషన్లు బుక్ చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఈ ఏడాది నవంబర్ ఒకటి నుంచి మళ్లీ 60 రోజులకు ముందే అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ చేసుకునేలా రైల్వే బోర్డు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్ల విషయమైన రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయం పట్ల ప్రయాణికుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ ప్రయాణికులను నివారించేందుకు ఈ విధానాన్ని ప్రవేశ పెట్టమని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.



కాగా ప్రస్తుతం అమలులో ఉన్న విధానం మేరకు ప్రయాణానికి 120 రోజుల ముందు రిజర్వేషన్ చేయించుకుంటే రైల్వేకు నాలుగు మాసాలవడ్డీ లభిస్తుంది. అదే 60 రోజులకు కుదిస్తే కేవలం రెండు మాసాల వడ్డీ మాత్రమే రైల్వే లభిస్తుందని పలువురు ప్రయాణికులు వివరించారు. మరికొందరు ప్రయాణికులు మాట్లాడుతూ.. ప్రయాణికులకు ప్రత్యేక రైళ్లపైవు ఆకర్షించి, ప్రోత్సహించేందుకే తాజాగా ఈ విధానాన్ని తెరపైకి తెచ్చారన్నారు. రెగ్యులర్ రైలు సర్వీసులను నిర్వహణాత్మక చార్జీలు మాత్రమే రైల్వేకు లభిస్తాయని, అదే ప్రత్యేక రైలు సర్వీసులను నడిపితే మామూలు చార్జీలపై అదనంగా మరో 1.3 రెట్లు ప్రత్యేక చార్జీల రూపేణ ప్రయాణికుల నుంచి రాబట్టాలనే ఉద్దేశ్యంతోనే రిజర్వేషన్ గడువు విధానాన్ని కేవలం రెండు మాసాలకు మాత్రమే పరిమితం చేశారు.

# దుర్గమ్మ ఆలయంలో ధ్యానకార్యక్రమం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈఓ కెఎస్ రామారావు నేతృత్వంలో జరిగింది. **- అలరించిన నృత్యప్రదర్శన:** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై శుక్రవారం పోలిశెట్టి సూర్యకాంతి, సాయి సంగీత నృత్య అకాడమి వారిచే జరిగిన నృత్యకార్యక్రమం భక్తులను అలరించింది. **- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,11,111 ల విరాళాన్ని శుక్రవారం గుంటూరుకు చెందిన ఇసుకొల్లు సునీల్‌కుమార్, హారికలు అందించారు.



నృత్యంతో అలరిస్తున్న కళాకారులు, విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్నదృశ్యం

వారికి దుర్గమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# నౌహేరాషేక్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పలు రకాల స్కీంల పేరిట లక్ష మందికి పైగా అమాయకులను నిండా ముంచి ఐదు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తివేసిన హీరా గోల్డ్ అధినేత, నగరానికి చెందిన నౌహేరా షేక్ బెయిల్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం రద్దు చేసింది. దశాబ్ద కాలం పాటు నౌహేరా షేక్ సాగించ చిన అక్రమ దందాలను మజ్లిస్ పార్టీ 2018లో రట్టు చేయడం తెలిసిందే. అప్పట్లో హీరా గోల్డ్ మోసాలను వెలుగులోకి తెవడంతో పాటు వందల సంఖ్యలో బాధితుల ను ఏకంగా బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయానికి మజ్లిస్ పార్టీ తీసుకురావడం సంచలనం రేపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ఆఖ రుకు గల్ఫ్ దేశాలలోనూ హీరా గోల్డ్ మోసాలు వున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తక్కువ ధరకు బంగారు నగలు, వజ్రాల నగలు ఇస్తానని అమాయకులను న మ్మించిన నౌహేరా షేక్ వందల కోట్ల రూపాయలను దండుకుంది. దీంతో పాటు అధిక వడ్డీ పేరుతోనూ వందల కోట్ల రూపాయలను అమాయకుల నుంచి వసూలు చేసింది.

2018 డిసెంబర్‌లో నౌహేరా షేక్‌ను ముంబాయి పోలీసులు అరెస్టు చేయగా చాలా కాలం పాటు ఆమె జైల్లో వున్నారు. అయితే బెయిల్‌పై విడుదలయ్యాక నౌహేరా షేక్ పలుమార్లు మీడియా సమావేశాలు నిర్వహించి తాను ఎవరినీ మోసం చేయలేదని, అందరి డబ్బులు చెల్లిస్తానని ప్రకటించింది అయితే ఆమె తన మాట లను నిలుపుకోలేదు.

మరోవైపు గత ఏడాది నౌహేరా షేక్‌కు సంబంధించిన 40 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ అధికారులు జప్తు చేశారు. టోలీచౌకిలోని నౌహేరా షేక్‌కు కళ్లు చెదిరే భవనంతో పాటు విలువైన ఆస్తులున్నాయి. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో వందల కోట్ల రూపాయల విలువచేసే భూములు, స్థిర చరాస్తులు వునా న్నయి. పలు గల్ఫ్ దేశాలలో అక్కడి షేక్‌లను కూడా నౌహేరా షేక్ మోసం చేసిందని అభియో గాలున్నాయి. కాగా నౌహేరా షేక్ బెయిల్‌ను రద్దు చేయాలని కొంతకాల ంగా ఈడీతో పాటు ముంబాయి పోలీసులు కోరుతున్నారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు శుక్రవారం నాడు ఆమె బెయిల్‌ను రద్దు చేయడంతో పాటూ ఆమెపై నమో దైన అన్ని కేసులను సత్వరం విచారించి, బాధితు లకు న్యాయం చేయాలని ఈడీని ఆదేశించింది. దీంతో నౌహేరా షేక్‌ను ఈడీ అధికారులు ఎప్పు డైనా అరెస్టు చేసే వీలుంది.

# పత్తి ధరల పతనం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు పతనం అవుతున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఇంకా పత్తి కొనుగోలు కేంద్రాలు తెర వకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు, దళారులదే ఇష్టారాజ్యమైంది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు 7,521 రూపాయలు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకూ పత్తి రైతులకు గరిష్ట ధర క్వింటాకు రూ.7,500 మాత్రమే దక్కింది. ఇప్పుడైతే ప్రైవేటు వ్యాపారులు, దళా రులు క్వింటాలు రూ. 5,500 నుండి రూ. 6.300 వరకూ కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కో రైతులు దాదాపు వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకూ నష్టపోతున్నారు. మరోపక్క వర్షాభావం, వర్షాలు కారణంగా రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గింది. వానాకాలం ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంతో అవి మొలకెత్తక పోవ డంతో రైతులు పత్తి విత్తనాలను రెండు సార్లు నాటారు. తర్వాత ఎడ తెరిపి లేని వర్షాలతో పత్తి మొక్కలు ఏపుగా పెరగలేదు. దీంతో పెట్టు బడి వ్యయం భారీగా పెరిగినా, పత్తి దిగుబడి తగ్గిపోయింది. ఒక్కో ఎక రం లో 10 నుండి 12క్వింటాళ్లు వచ్చేదిగుబడి ప్రస్తుతం 50 శాతనికి పడిపోయింది.

# హైకోర్టులో రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ దాఖలు

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి ఏడు నెలలుగా చంచల్‌గూడ జైల్లో వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం నాడు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇంతకు ముందు రాధాకిషన్ రావు దాఖలు చేసిప పలు బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు డిస్మిస్ చేయడం తెలిసిందే. దీంతో ఆయన బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. రాధాకిషన్ రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దా ఖలు చేయాలని హైకోర్టు పోలీసు శాఖను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 23వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిష న్ రావు ఎ4గా వున్నారు. కాగా ఈ కేసులో ఎ1గా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మరో కీలక నిందితుడు శ్రావణ్ రావులు అమెరికాలలో వుండగా వారిని అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండడం తెలిసిందే.

# కేంద్ర సర్వీసులకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్

## డిచ్‌పల్లి టిఎస్ఎస్‌పి కమాండెంట్ బదలీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్ కేంద్ర సర్వీసుల్లో భాగంగా సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో అసిస్టంట్‌గా బదిలీ అయ్యారు. పోలీసు అకాడమిలో ఆయన ఐదేళ్లపాటు పనిచేస్తారు. సింగన్వార్ 2012 బ్యాచ్ అధికారి. కాగా ఆయన సతీమణి డిచ్‌పల్లి స్పెషల్ పోలీసు కమాండెంట్‌గా వున్న రోహిణి ప్రియదర్శిని కూడా బదిలీ అయ్యారు. రోహిణి ప్రియదర్శిని కూడా 2012 బ్యాచ్ అధికారి. ఆమెను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు.



గాంధీనగర్‌లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

# మూసీపై ప్రతిపక్షాలది నీచరాజకీయం:

## మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా విమర్శించారు. మూసీ పక్కన నివసించే ఏ ఒక్క పేదవానికీ అన్యాయం జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చెరువులు, నదులను కాపాడే బాధ్యత ప్రజలందరిపై ఉందని స్పష్టం చేశారు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ డెవలప్‌మెంట్ బోర్డు జీఓ ఎంఎస్ 7ను తీసుకువచ్చిందనీ, మూసీ రివర్ బౌండరీస్‌ను సైతం గత ప్రభుత్వమే నిర్ణయించిందని గుర్తు చేశారు. మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవ కార్యాచరణలో భాగంగా నిర్వాసితుల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఆర్అర్ ప్యాకేజి ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గత ప్రభుత్వం మూసీ శుద్ధీకరణకు సంబంధించి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందనీ, దానికి డైరెక్షన్స్ మినెట్స్ కూడా ఇచ్చి ఇప్పుడు దానినే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మూసీని కాపాడు కోవడం ఒక్క రోజులో సాధ్యమయ్యే పని కాదనీ, ఈ ప్రాజెక్టు కొత్తది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 14 గ్రామాలు మల్లన్నసాగర్‌లో మునిగిపోయాయనీ, భూ నిర్వాసితులకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. మీరు తెచ్చిన రెండు భూ సేకరణ చట్టాలను హైకోర్టు కొట్టివేసిందనీ, భూ నిర్వాసితుల పోరాటంపై పోలీసులతో జులుం, లాఠీ చార్జీలు చేయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాల మాటలను పూర్తిగా ఖండిస్తున్నామనీ, గాలి మాటలు, అబద్ధపు ఆరోపణలు ఇవి కాదు రాజకీయమంటే అని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ ఎలా సాగిందో ప్రజలకు తెలుసనీ, కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రుణాలు ఎలా తీసుకున్నారో ప్రజలందరికీ పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్ర మంలో భాగంగా నిర్వాసితులయ్యే అందరినీ ఆదుకుంటామనీ, ఆ కుటుంబాల్లో అభద్రత ఉండకూడదనీ, దానికి మేము బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలనీ, ప్రజలు అన్ని విషయాలు ఆలోచిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ్మా స్పష్టం చేశారు.

# మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను కూల్చడం అన్యాయం

## కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం న్యాయం కాదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లో రూ.50లక్షలతో స్థానిక హరిత అపార్ట్‌మెంట్ లేన్, వాల్మీకినగర్ ప్రాంతాల్లో అండర్‌గ్రౌడ్ వాటర్‌కు సంబంధించి నిర్మాణ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. మూసీపరీవాహక ప్రాంతాల్లో ముప్పై నుంచి నలబై యేళ్లుగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయవద్దని, ఈ ప్రాజెక్టు పునరుజ్జీవన చర్యలను తాము వ్యతిరేకించడం లేదని, నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వ్యవస్థ లేని కారణంగా అనేక ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్‌లలో మురుగునీరు కలవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వర్షాకాలంలో నీటమునిగి అనేక ఇబ్బందులు ఎదురవు యతున్నాయన్నారు. ప్రస్తుతం ముప్పై శాతం జనాభా హైదరాబాద్‌లో నివాసముంటున్నారని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించడంతో పాటు, పైప్‌లైన్‌లను మెరుగుపరిచే విధంగా ప్రతిపాదనలు పంపే ప్రయత్నం ప్రభుత్వం చేయాలన్నారు.

# మాజీమంత్రి హరీశ్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన ఇంటిని ఆక్రమించి, అక్రమంగా ప్రవేశం చారంటూ ఓ వ్యక్తి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా మాజీమంత్రి హరీష్‌రావు తమ్ముడు, మరదలు, మేనమామతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు నిర్మాణం కోర్టు వివాదంలో ఉండగా, తాజాగా కేసు నమోదు కావడం సంచలనంగా మారింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మియాపూర్ మాత శ్రీనగర్‌లో దండు లచ్చిరాజు, జానకీరామరాజు అనే వ్యక్తులు ఇద్దరు కలిసి ఓ భవనాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవనాన్ని ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు అద్దెకు ఇచ్చారు. కాగా ఈభవనంలో జానకీరామరాజుకు ఉన్న ప్లాట్లను ఫాస్మో హాస్పిటాలిటీ కొనుగోలు చేసింది. కాగా నిర్మాణ సమయంలో లచ్చిరాజు తనవాటకింద వచ్చిన ఖర్చును చెల్లించకపోవడం వివాదానికి కారణమైంది. ప్రస్తుతం ఈ భవనంలో కార్యాలయం, కాలేజీ, ప్లాట్లు ఉండగా, మొత్తం భవనాన్ని తమ ఆధీనంలోకి ఫాస్మో కంపెనీ తీసుకుందని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై వివాదం కోర్టుకు చేరగా, 2019నుంచి వివాదం కోర్టులో ఉంది. ప్రస్తుతం ఫాస్మో హాస్పిటాలిటీ కోర్టు ఇంజక్షన్ ఆర్డర్‌తో భవనం ఆధీనంలో ఉంచుకున్నారు. కాగా దండు లచ్చిరాజు ఈమధ్య కాలంలో చిట్టిబాబు అనే వ్యక్తికి తన భాగాన్ని జిపిఏ చేశాడు. జిపిఏ చేసుకున్న వ్యక్తి భవనంలోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తే ఫాస్మో హాస్పిటాలిటీ యాజమాన్యం అడ్డుకుంటున్నారని చిట్టిబాబు పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ఫాస్మో హాస్పిటాలిటీకి చెందిన తన్నీరు గౌతం, తన్నీరు పద్మజారావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, గోని రాజ్‌కుమార్‌గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతిలతో పాటు మొత్తం 8మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు సోదరుడు, సోదరుడి భార్య, మేనమామలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈమేరకు మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

### 21లోగా పరిష్కరించాలి.. లేకపోతే 22న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విజ్ఞప్తి చేసింది. సీఎస్‌తోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి శేషాద్రికి కూడా వినతిపత్రం ఇచ్చినట్టు జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈ నెల 21లోపుగాన ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే.. ఉద్యోగుల ఒత్తిడి మేరకు ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని జేఏసీ నాయకులు సీఎస్‌కి తెలిపారు. తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల్లో కొన్నిటిని తీర్చినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతు న్నట్టు తెలిపారు. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైతే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని .. పీఆర్‌సీ ఏర్పాటు చేసి మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ అమలుచేస్తామని అలాగే ఉద్యోగ, పెన్షన ర్లందరికీ హెల్త్‌కార్డులను మంజూరు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పారని జేఏసీ నాయకులు తెలిపారు. వాటితోపాటు 317 జీవోలో జరిగిన అనేక తప్పులను సవరించి ఉద్యోగులందరికీ న్యాయం చేసేట్టుగా అనే ఉద్యోగ అనుకూల విధానాలను చేపడతామని చేయడంతో యావత్ తెలంగాణ ఉద్యోగవర్గం కొత్త ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిద్దామని జేఏసీ సంఘాలు అభిప్రాయపడుతున్నాయని.. అందుకే ప్రభు త్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రులకు పోలీస్ భద్రత

## ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానించనుంది. భద్రతపై 24 గంటలూ పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రధాన గేట్ల వద్ద స్క్రీనింగ్, చెకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుంది. ప్రైవేట్ ఆసుపత్రుల మాదిరిగానే రోగుల బంధువులకు విజిటర్స్ పాస్‌లను అందించనుంది. వైద్యుల రక్షణకు కమిటీలను సైతం ఏర్పాటు చేయనుంది.

# బిసి కులగణనకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

## కిషన్‌రెడ్డి, కూనంనేని, కోదండరామ్‌కు బిసి సంక్షేమం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగబోయే సమగ్ర కులగణనకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని బీసీ కులాల లెక్కలు తేలడానికి తమ వంతుగా బీసీలకి రాజకీయ పార్టీలు అండగా నిలవాలని కోరుతూ శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో వినతిపత్రాలు ఇచ్చారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌ని కలిసి విజ్ఞప్తి చేసినట్టు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర కులగణను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందని తెలిపారు.

దీంతో ఇప్పటికే కులగణన ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి చారిత్రాత్మకంగా సమగ్ర కులగణన నిర్వహిస్తున్నందున ఈ కులగణన విజయవంతం కావడానికి ఎలాంటి విభేదాలకు, వివాదాలకు తావు లేకుండా కులగణన సవ్యంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు మద్ధతు పలకాలని విజ్ఞప్తి చేశారు. సమగ్రకులగణన అంశంపై ఈ నెల 20న సోమాజీగూడప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీల సమావేశానికి హాజరు కావాలని కోరినట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# నిల్వ చికెన్‌కు కలరింగ్.. తిన్నారంటే రోగాలు ఖాయం



బేగంపేట ప్రకాశంనగర్‌లో బాలయ్య చికెన్ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

## బాలయ్య చికెన్ సెంటర్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

### గుర్తించిన 700 కిలోల కుళ్లిన మాంసం.. చికెన్ సెంటర్ సీజ్

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాత వార్త:** బేగంపేట ప్రకాశం నగర్‌లో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు బాలయ్య చికెన్ సెంటర్లో నిర్వహించిన తని ఖీలలో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. అక్కడ కుప్పలు కుప్పలుగా ఉన్న కుళ్లిన చికెన్‌ను చూసి అధికారులు షాక్ తిన్నారు. కెమికల్స్ పూసి మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారన్న విషయం వారిని విస్మ యానికి గురి చేసింది. 700కేజీల కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేసారు. కుళ్లిన చికెన్‌ను కెమికల్స్ కలిపి అమ్మ కాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. యాజమాన్యం పై కేసులు నమోదు చేసారు. నిల్వ ఉంచిన కోళ్ల వివిధ భాగాలను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచి విక్ర యిస్తున్నట్లు వారు తనిఖీల్లో గుర్తించారు. గత కొన్నే ళ్లుగా ఇక్కడ గోదాం ఏర్పాటు చేసుకుని కొవ్వు, కాళ్లు, ఎము కలను రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచినట్లు తెలిపారు. నిల్వ ఉంచిన చికెను వీరు మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. కోడిలోని వ్యర్థ పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి అమ్మడం వల్ల ఇది తిన్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నట్లు వారు పేర్కొన్నారు. గత ఆరు నెలల నుంచి చికెన్ లోని వ్యర్థ పదార్థాలను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఫ్రిజ్ నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుందని వారు తెలియజేసారు.

**అంతా కల్తీమయమేనా?**

ఇటీవల కాలంలో హోటళ్లలో తిండి తినాలంటేనే ప్రజలు జంకుతు న్నారు. అది హోటలైనా, షవర్మా అమ్మే షాప్ అయినా, రోడ్డు పక్కన ఉండే చికెన్ పకోడి బండి అయినా ఏదైనా రంగుల మాటున అనారోగ్యం పొంచి ఉండి ఆస్పత్రి పాల్జేస్తుండటంతో ఎక్కడ నాణ్యమైన ఆహారం దొరుకుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కారణం ఎప్పుడో తెచ్చిన మాంసాన్ని వండటం లేదా వండిన దాన్నే వేడి చేసి విక్రయించడం, దీంతో ప్రజలు ప్రజలు కాస్త సమయం తీసుకుని ఓపిక తెచ్చుకుని ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంటే మేలనిభావించి వండుకునే తినేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారి సమాచారం తెల్సిన వారు సంబంధిత శాఖాధికారులకు తెలియ జేయాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పెసర్ల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిరాకరణ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిపోయిన పెసర్లను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ నిరాకరిస్తోంది. నాఫెడ్ నిబంధనలు ప్రకారం తడిసిన పెసలను కొనుగోలు చేయడం జరగ దని మార్క్‌ఫెడ్ అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. నిబంధనల ప్రకారం పెసర్లలో తేమ శాతం 12 కంటే మించితే వాటిని కొనుగోలు చేయలేమని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల ఎకరాల్లో పెసరను సాగైంది. తద్వారా 17,800 టన్నుల మేర దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని అత్యధికంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహ బూబాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో అత్యధికంగా రైతులు పెసర్లను సాగు చేశారు.

# రౌడీషీటర్ చోటాఖైసర్ దంపతుల ఆస్తులు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** జంటనగరాలతోపాటు శివా ర్లలో పలు హత్యలతో పాటు దోపిడీలు, బలవంతపు సెటిల్మెంట్లు, వసూళ్లకు సంబంధించి ప దుల సంఖ్య లో కేసుల్లో నిందితుడుగా వున్న రౌడీషీటర్ చోటా ఖౌసర్ అలియాస్ ఖైసర్ పహిల్వాల్ అతని భార్య సహిదా బేగంకు సంబంధించిన కోటీ ఎనిమిది లక్షలరూపాయల ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. పశ్చిమ మండల పరిధిలోని హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో చోటా ఖైసర్‌పై రౌ డీషీట్ నమోదు అయివుంది. పలు కేసుల్లో ఇతనికి జైలు శిక్ష కూడా పడింది. ఇతను సొంతంగా ఒక రౌడీ గ్యాంగ్‌ను నడుపుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. ఇత ని ముఠాకు ప్రత్యర్థి ముఠాలతో పలుమార్లు గొడవలు జరగగా ఇందులో రెండు వర్గాల తరపున పలువురు రౌడీలు హత్యకు గురయ్యారు. ఇక ఖైసర్‌పైనా పలు మార్లు హత్యాయత్నం జరిగాయి. కాగా చోటా ఖైసర్ అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. హైదరాబాద్‌లో ఓ రౌడీషీటర్‌కు సంబంధించిన ఆస్తులను ఈడీ జప్తు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



మూసీ పునరావాస మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క తదితరులు

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ 3.44 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ

### ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ: మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 18, ప్రభాతవార్త :** మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని, మంత్రి సీతక్క పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి సీతక్క అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు వచ్చే బాధను గుర్తుచేస్తూ ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికినీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఉన్న కాలంలో మూసీ నీటిని తాగునీరుగా, స్నానాలు చేసేందుకు వాడుకునేలా, రైతులు ఉపయోగించుకునేలా తీసుకు రావడానికి కృషి చేస్తున్నారన్నారు. బాధిత మహిళలకు రూ 2లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అందులో రూ 1.40లు సబ్సిడీగా ఉంటాయని మిగిలిన రూ 60వేల రూపాయలు మూడుసంవత్సరాలలో చెల్లించే విధంగా వారికి అవకాశం కల్పించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు మహిళలకు కల్పిస్తున్నామన్నారు.

పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, అలాగే రెండుపడక గదుల నిర్మాణం ఉచితంగా అందించామన్నారు. మూసీ రివర్ పరిసరాల్లో జీహెచ్ఎంసీ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేసారని మంత్రి సీతక్క ప్రశంసించారు.

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ మలక్ పేట నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినపుడు పునరావాస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె డబుల్ బెడ్రూం కాలనీలో 130కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజ్, మూసీ జేడీఎం గౌతమి, శ్రీనివాసరెడ్డి, మూసీ ఈ డీ ఎస్ సీ కార్పొరేషన్ ఎండి మల్లయ్యభట్టు, డీఈఓ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 627

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేసే వారి సంఖ్య వారం వారం పెరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఇక్కడ నిర్వహిస్తున్న ప్రజావాణీకి ప్రజలు పోటెత్తుతున్నారు. తాజాగా శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి దరఖాస్తులు సమర్పించారు. శుక్రవారం రోజు మొత్తం 627 దరఖాస్తులు అందాయి.

వీటిలో హౌసింగ్ కోసం 185దరఖాస్తులు, సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి 108దరఖాస్తులు, రెవెన్యూశాఖకు సంబంధించి 60దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, ప్రవాసీ ఎన్ ఆర్ ఐ విభాగానికి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 213దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ప్రజావాణీకి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## మూసీ పునరుజ్జీనం అడ్డుకోవాలని బిఆర్ఎస్ నేతల రాద్ధాంతం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ పునరుజ్జీవం అడ్డుకోవాలని బిఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ మూసి బాధితుల వద్దకు పోదాం అంటూ సిఎం రేవంత్‌రెడ్డి కి మాజీ మంత్రి హరీష్‌రావుకు సవాల్ చేయడం పట్ల జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ వద్దకు వెళ్ళితే హరీష్‌రావును జనమే అడ్డుకున్న సంగతి మరువరాదని ఆయన గుర్తుచేశారు. మేం నిర్వాసితులకు అండగా ఎప్పుడు ఉంటామని కానీ కెసిఆర్ మల్లన్నసాగర్ నిర్వాసితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని ఆయన చెప్పారు. హుస్సేన్‌సాగర్ కొబ్బరినీళ్ళవలే చేస్తా అని ఏంచేశారని జీవన్‌రెడ్డి హరీష్‌రావును ప్రశ్నించారు. మూసి ప్రక్షాళనకు సలహాలు ఇవ్వండి అని కోరారు. మూసీతోపాటు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. తెలంగాణ వనరులను బిఆర్ఎస్ కొల్లగొట్టింది. గ్రూప్ వన్ వాయిదా వేయాలని మూసీ ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్‌కు పేరొస్తుందని బిఆర్ఎస్ బిజెపి అడ్డుపడుతున్నాయని ఆరోపించారు.

## మూసీపై మూర్ఖంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ నేతలు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులు మూసీ నది సుందరీకరణ పై మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటించారు. ప్రజలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పిన కూడా వారికి గుణపాఠం రాలేదు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూసీ నది పునర్జీవనం ఎంతో పవిత్రమైనది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మూసి నది పునర్జీవన కార్యక్రమంలో సజావుగా సాగడానికి సహకరించాలని సిఎం ప్రతిపక్ష నాయకులను కోరారు. సహకరించకపోగా విమర్శించడం వారి అవివేకం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో మూసీ కలుషితమైందని దానిని ప్రక్షాళన కోసం వారి పాలన రోజుల్లోనే కృషిచేస్తే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన అన్నారు. మా ప్రభుత్వం రెండులక్షల రుణమాఫీ రైతులకు చేసింది. నాలుగులక్షలు ఇళ్ళు ఇస్తాం, ఉద్యోగాల నియాకాలు ఫ్రీ బస్సు ఇవన్నీ మేమే చేస్తాము అని ఆయన అన్నారు. మీరు అధికారంలో ఉండి ప్రజాసంక్షేమం మరిచారు మేం చేస్తుంటే సహకరించకుండా అడ్డుకుంటున్నారు. ప్రజలు వీటిని గమనిస్తున్నారని సరైన సమయంలో మీకు సమాధానం ఇస్తారని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఐటి ఎగుమతులకు మిడ్‌మార్కెట్ జిసిసిలు కీలకం

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ఐటి ఎగుమతులు, ఆర్థిక వృద్ధిని నడపడానికి మిడ్ మార్కెట్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు(జిసిసిలు) కీలకమైనవి ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టి హబ్ హోస్ట్ చేసిన జిసిసి ఇన్నోవేషన్ సమ్మిట్ -2024లో మాట్లాడారు. తెలంగాణ ఐటి ఎగుమతులలో జిసిసిలు కీలకం అన్నారు. ఈ సమ్మిట్‌లో బిఎఫ్ఎస్ఐ, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్, ఏరోస్పేస్, టెక్నాలజీ వంటి పరిశ్రమల నుంచి 200 మందికి పైగా నాయకులతో సహా 400 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో హైదరాబాద్‌కు ఉన్న అసాధారణ ప్రతిభతో పాటు సహాయక విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో, తామే ఈ కీలక ప్లేయర్స్‌ను ఆకర్షించడానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. మా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ టి హబ్‌లో కీలకమైందన్నారు. స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, కార్పొరేషన్‌లను ఏకం చేసి అసాధారణమైన విలువను అందించడంతో పాటు స్టార్టప్‌లను యూనికార్న్ స్థితికి చేరుకునేలా చేస్తుంది. అందరం కలిసి గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.

ఈ పరివర్తన ప్రయాణంలో మాతో సహ కలిసి పనిచేయడానికి పారిశ్రామికవేత్తలు, జిసిసి నాయకులు, భాగస్వాములందరినీ ఆహ్వానిస్తున్నా మన్నారు. డైనమిక్, సహకార వాతావరణాన్ని సృష్టించే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా టి హబ్, ఐఈఈఈ, టొరంటో బిజినెస్ డెవలప్‌మెంట్ సెంటర్ కెనడా, మెడ్ ట్రానిక్‌తో సహా కీలకమైన ఎనిమిది వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను ప్రకటించింది దన్నారు. ఈ భాగస్వామ్యాలు, జిసిసి సెక్టార్‌లో ఆవిష్కరణలు, శ్రేష్ఠతను వేగవంతం చేయడం, గ్లోబల్ కార్పొరేషన్‌లు, అత్యాధునిక సాంకేతికతను కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. టి హబ్ సిఈఓ సుజిత్ జాగిర్దార్ మాట్లాడుతూ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌లకు తెలంగాణ కీలక కేంద్రంగా మారబోతుందన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ పెరుగుతున్న ఆకర్షణను సమ్మిట్ ప్రదర్శించింది. జిసిసి వృద్ధిని పెంపొందించే, ఈ కేంద్రాల కోసం భారతదేశాన్ని అగ్ర గమ్యస్థానంగా ఉంచే ఈవెంట్‌ను హోస్ట్ చేసినందుకు తాము గర్విస్తున్నామన్నారు.

# మూసీ పునరుజ్జీవం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

### నీ సవాల్‌కు నేను రెడీ : సిఎంనుద్దేశించి హరీశ్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను బలవంతంగా తరలించారని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మూసీ నుంచి మల్లన్న సాగర్, రంగనాయకసాగర్‌కు వెళ్దామని శుక్రవారం సవాల్ విసిరారు. స్వయంగా తానే కారు డ్రైవింగ్ చేస్తా, తన పక్కన కూర్చో, ఇద్దరం కలిసి వెళ్దామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్ధమే ఆశ్చర్యపడేలా సిఎం రేవంత్ సచివాలయంలో గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించారని, ఎలాంటి ఆలోచన లేకుండా సిఎం మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం 9 గంటలకు తాను సిద్ధంగా ఉంటానని హరీశ్‌రావు చెప్పారు. ముందు మూసీ బాధితుల దగ్గరకు వెళ్దామని, ఆ తర్వాత మల్లన్న సాగర్‌కు వెళ్దామన్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారో చూద్దామన్నారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం స్థాయిని దిగజార్చారని చెప్పారు. కెసిఆర్ హయాంలోనే మూసీలోకి నీళ్లు తెచ్చేందుకు డిపిఆర్ కూడా సిద్ధమైందని హరీశ్‌రావు అన్నారు. మూసీలోకి వ్యర్థాలను తరలించే పరిశ్రమలను ఫార్మా సిటీకి తరలించాలనుకున్నామని పేర్కొన్నారు. మూసీలోకి వస్తున్న వ్యర్థాలను ఆపాల్సిన అవసరం ఉందని చెప్పారు. మూసీ పునరురుజ్జీవం అంటే నదీ జలాల శుభ్రంతో ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. మూసీ పునరుజ్జీవం అని చెబుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పేదల ఇళ్లు కూలగొట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రివర్ ఫ్రంట్ ఏంటీ, దాని వెనుక ఉన్న స్టంట్ ఏంటని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణలో భాగంగానే మేం 31 ఎస్టీపీలు నిర్మించాం, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. అసలు పని వదిలిపెట్టి ఇళ్లు కూలగొట్టడంపై దృష్టి పెట్టారని, శని, ఆదివారాలు చూసి పేదల ఇళ్లపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో, ఫార్మాసిటీకి మేం సేకరించిన భూమితో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దుయ్యబట్టారు. మూసీపై సిఎం రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్, బిఆర్ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్, నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు, నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్‌పార్క్ వద్ద నా వెనుక నిలబడి నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడీవి నువ్వు, మా బిఆర్ఎస్ పొత్తుతోనే నవ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్, నీకు కృతజ్ఞత ఉన్నదా... బిఆర్ఎస్ పార్టీ మీద? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి అని రేవంత్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ వర్సిటీని సందర్శించిన కర్ణాటక మంత్రి



వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తున్న కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి

### విశ్వవిద్యాలయంలో చేపడుతున్న కార్యక్రమాల వివరణ

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు 18, ప్రభాతవార్త :** నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనం వద్ద ఆయనకు రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో చలువరాయస్వామి ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యా లయం చేపడుతున్న బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశ్వవిద్యాలయం రిజి స్ట్రార్, కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వివిధ విభాగాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను, అందిన పురస్కారాలను గురించి వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను తెలు సుకోవడం పట్ల కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి ఆసక్తిని వ్యక్తపరిచారు.

అనంతరం రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం లో ఏర్పాటు చేసిన డ్రోన్ అకాడమీని వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. డ్రోన్ అకాడమీ ద్వారా చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు గురించి ఆయన శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిపాలనా భవనంలోని అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను కూడా వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఓఎస్‌డి ప్రొఫెసర్ పాటిల్‌తోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో- మనయాత్రి మధ్య ఒప్పందం

### రోజుకు 5 లక్షల మంది ప్రయాణికులు మెట్రోలో ప్రయాణం

### ఎల్అండ్‌టి మెట్రో ఎండి కెవిబి రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రయాణికుల చివరి గమ్యస్థానం వరకు కనెక్టివిటీ కోసం హైదరాబాద్ మెట్రో మనయాత్రితో ఎంఒయు చేసుకుంది. ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు రవాణా సదుపాయాన్ని మనయాత్రి చేపట్టనుంది. ఈమేరకు శుక్రవారం గచ్చిబౌలిలోని టిహబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మనయాత్రి, హైదరాబాద్ మెట్రో అధికారులు భాగస్వామ్య ఒప్పందాల మీద సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్ఆండ్‌టి మెట్రో రైల్ ఎండి, సిఈఓ కెవిబి రెడ్డి మాట్లాడుతూ మరో నెలలో హైదరాబాద్ మెట్రో రైల్ 7వ వార్షికోత్సవం జరుపుకోబోతుందని అన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోను రోజుకు 5లక్షల మంది ప్రయాణికులు ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. 2027 నాటికి ఈ సంఖ్య 7లక్షలకు దాటుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సంస్థలతో హైదరాబాద్ మెట్రో రైల్ ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా మనయాత్రి సంస్థతో హైదరాబాద్ మె ట్రో ఎంఒయు చేసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే గత మూడు నెలలుగా ఈ విషయమై సమీక్షలు, ట్రయల్ రన్ నిర్వహించామని అన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పేరుతో ప్రయాణికులకు చివరి గమ్యస్థానం వరకు చేర్చే ప్రయత్నంలో భాగంగా ఈ భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మెట్రో ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. మనయాత్రి ఆన్‌లైన్ సర్వీసుల బుకింగ్‌తో ప్రయాణికులు సులభంగా ఇళ్ల నుంచి మెట్రోకు చేరుకోవచ్చని తెలిపారు. మనయాత్రి సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా, సర్వీసు చార్జి వసూలు చేయకుండా ఈ కార్యక్రమంలో మొత్తం చార్జీని డ్రైవర్లకే చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. బెంగళూరు, కొచ్చిలలో అక్కడి మెట్రోలతో మనయాత్రి అనుసంధానమై విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. నామమాత్రపు చార్జీతో ప్రయాణికులు ఇళ్ల నుంచి మెట్రోకు, మెట్రో స్టేషన్ నుంచి ఇళ్లకు వెళ్లే అవకాశం మనయాత్రితో ఉందన్నారు. ప్రయాణికులు పెరుగుతున్న కారణంగా హైదరాబాద్ మెట్రోలో ఉన్న 3బోగీలను 5బోగీలుగా పెంచాలనే ప్రతిపాదన ఉందన్నారు.

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అందిస్తున్న పలు ఆఫర్లు అక్టోబరు 1వ తేదీన ముగియగా, వాటిని మార్చి వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనయాత్రి సిఈఓ మంగళం సెల్వన్, ఎల్ఆండ్‌టి హైదరాబాద్ మెట్రో చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీ వరదరాజన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుదీర్, వైస్ ప్రెసిడెంట్ రవిశంకర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషీ వర్థన్, చీఫ్ ఫైనాన్స్ ఆపీసర్ అనురీ శర్మ, హెచ్ఆర్ హెడ్ అనుప్రో మండల్‌లతో పాటు మనయాత్రి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఒప్పందం చేసుకుంటున్న హైదరాబాద్ మెట్రో, మనయాత్రి అధికారులు

# ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో దారుణం

### కనుమరుగైన మానవత్వం.. మరుగుదొడ్డిలో శిశువు మృతదేహం




హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** శాస్త్ర, సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న నేటి తరుణంలో మానవత్వం మచ్చుకైన కానరావడం లేదు.. సృష్టికి మూలం అమ్మ.. ఆ అమ్మతనానికే మాయని మచ్చ తెచ్చేలా ఓ మహిళ తన కడుపులో పెరుగుతున్న బిడ్డను అబార్షన్ చేయించుకుని, ఆ మృతదేహాన్ని లాట్రిన్‌లో పడవేసి, సభ్య సమాజం తలదించుకునేలా చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియన మహిళ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం పక్కన ఉండే మరుగుదొడ్ల వద్ద అప్పుడే అబార్షన్ చేసిన మృత ఆడశిశువును లాట్రిన్‌లో వదిలివేసిన సంఘటన కలకలం సృష్టించింది. గురువారం రాత్రి మహిళ లాట్రిన్ లోపలికి వెళ్లి అక్కడే అబార్షన్ చేసి తీసివేసిన శిశువును వదిలివేసి వెళ్లినట్లు ఆ బాత్రూమ్‌లోకి వెళ్లిన మహిళల కంటపడడంతో విషయం బయటకు పొక్కింది. 24గంటలు రోగులతో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉన్న ఆ మహిళ ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూమ్‌లోకి ఎలా వెళ్లింది..? గర్భం దరించిన మహిళనే అబార్షన్ చేసిన శిశువును వదిలివేసిందా..? లేక ఆమె సహాయకురాలు ఎవరైన వదిలివేసి వెళ్లిపోయారా..? అన్న విష యం తెలియాల్సి ఉంది. కాగా, బాత్రూమ్‌లో మృతదేహాన్ని చేసిన మహిళలు డ్యూటీ వైద్యుడి దృష్టికి తీసుకెళ్లడంతో వారు పోలీసులకు ఉన్నత వైద్యాధికారులకు సమాచారాన్ని అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆసుపత్రిలో జరిగిన తీరును పరిశీలించి, సీసీ పుటేజ్‌లను స్వాధీనం చేసుకుని, తమదైన కోణంలో ఆరా తీస్తున్నట్లు సిఐ తిరు మల్‌గౌడ్ తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితమే గర్బిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడంలో జాప్యం చేయడంతోపాటు వచ్చిన రోగులకు సైతం సరైన వైద్యం అందించడం లేదనే ఆపోహలు అందరి మదిలో కదులుతున్నాయి. దాని నుండి బయటపడక ముందే మరో సంఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం పట్ల స్థానికంగా చర్చానీయంశం అవుతుంది.




## మూసీ వ్యతిరేకులను రోడ్లపై తిరుగనివ్వం

### దొరబాటలో మతిభ్రమించి మాట్లాడుతున్న 'ఈటల'

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ వ్యతిరేకించే నాయకుల లాగులు ఉడబీకుతాం రోడ్లమీద తిరుగనివ్వం అంటూ భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈటల రాజేందర్ మూసీ నీళ్ళతో స్నానం చేయాలని సవాల్ విసిరారు. వాసన రావడంలేదని మీరు స్నానం చేసి అంటే మూసి ప్రక్షాళన అవసరంలేదని అప్పుడు అందామని ఆయనకు హితవు చెప్పారు. ఈటెల రాజేందర్ బిజెపిలోకి పోయి కలుషితమైందని పాతబాస్‌లు కెసిఆర్, కెటిఆర్‌లను ఆయన అనుసరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తానని గతంలో కెసిఆర్ హౌలా మాటలు మాట్లాడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హౌలా మాటాలు మాట్లాడటంలేదని లక్షకోట్లు అనే పదం పట్టుకొని సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మూసీకి పునర్జీవనం తీసుకొనిరావాలని భావిస్తున్నాడని ఇప్పుడు పదేండ్ల బిఆర్ఎస్‌పాలనకు పదినెలల రేవంత్‌రెడ్డి పాలనకు మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన అన్నారు. పేదలు మురికి కూపంలోనే బతకాలని బిఆర్ఎస్ బిజెపి నేతలు భావిస్తున్నారని విమర్శించారు.

## ఒయు విశ్రాంత ప్రొ. సత్యనారాయణ అకాలమరణం



ప్రొ.సత్యనారాయణ (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఒయు ఫిజికల్ ఎడ్యు కేషన్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొ.వడ్డేపల్లి సత్యనారాయణ(60) గుండెపోటుతో మరణించారు. గత జూలై పదవీవిరమణ చేసిన ఆయన సబ్జెక్టు నిపుణుడిగా గజ్వేల్ సమీపంలో ఒక ప్రైవేటు యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ నియామకాల ఇంటర్వ్యూలో శుక్రవారం పాల్గొన్నారు. మధ్నాహ్నం 12 గంటల సమయంలో ఆయనకు ఆకస్మాత్తుగా గుండె పోటు వచ్చింది. దీంతో ఆయన అక్కడే కుప్పకూలిపోయాడు. సమీపంలోని ఓ ఆసు పత్రికి తీసుకెళ్లగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒయులో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1997లో చేరారు. ఆయన గతంలో ఒయులో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ తదితర బాధ్యతలను నిర్వర్థించారు. ఆయన మృతి పట్ల ఒయు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, పాలమూరు యూనివర్సిటీ మాజీ ప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్ ఒయు ఫిజికల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్

### 21 నుంచి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 21 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌ను నేటి(శుక్రవారం.. అక్టోబర్19) నుంచి ప్రారంభం కానుంది. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)-2024 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 ఉన్న సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు.

శనివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి.. ఈ నెల 22 వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 21 నుంచి 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉండగా.. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఆట

# తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో
# న్యూజిలాండ్ భారీ స్కోరు



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనుకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

## 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.





## వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు
# మరో రెండు పతకాలు
## వివాన్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసే సరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జిత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జిత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మిత్‌తో ర్యాంకులో నిలిచింది.

## టీ20 సిరీస్ శ్రీలంక కైవసం
### వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్ల వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్ధశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

# టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు



**న్యూఢిల్లీ:** ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు

### 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తున

మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కమ్రాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు. దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

## న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్
# మహిళా టీమ్ ఖరారు



**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారథ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ వస్త్రాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్ట నుండి తేజల్ హస్నాబిస్, సయాలీ సత్గారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, సయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

# ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయ



లేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.

# ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్

పనిచేస్తుననన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది. సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించబడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా

మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్థ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరంగా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్ అవుతుందని హామీ ఇచ్చారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొను గోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.



# 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్

# వాణిజ్యం

**ముంబై, అక్టోబరు 19:** వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.




# గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

**ముంబై, అక్టోబరు 19:** గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో,యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.



# క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

**ముంబై, అక్టోబరు 19:** టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్ధుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకుందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కష్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్‌ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14